మా కలం.. మీ గళం..

# మన గళం

దిన పత్రిక

RNI : APTEL/ 2017/74310

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ | ఎడిటర్ : నంద కిషోర్ | సంపుటి : 08 | సంచిక : 01 | మంగళవారం | 27 - 05 - 2025 | పేజీలు: 8 | వెల: 4


## బస్టాండ్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి



3లో..

## ఆ ఫొటోలు చూస్తేనే రక్తం మరిగిపోతుంది


### పేదరిక నిర్మూలన, వికసిత భారత్ నిర్మాణమే తమ ధ్యేయమని స్పష్టీకరణ



మన గళం డెస్క్ : దేశ విభజన సమయం నుంచి పాకిస్థాన్ ఏకైక లక్ష్యం భారత్‌తో శత్రుత్వమేనని, అయితే భారతదేశం మాత్రం పేదరిక నిర్మూలన, దేశాభివృద్ధికే ప్రాధాన్యత ఇస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. గుజరాత్‌లోని దహోద్‌లో సోమవారం జరిగిన ఓ సభలో ఆయన మాట్లాడుతూ, పహల్గామ్ దాడి అనంతరం భారత సాయుధ బలగాలు చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయాన్ని గుర్తుచేస్తూ ఉగ్రవాదంపై తమ ప్రభుత్వ కఠిన వైఖరిని మరోసారి నొక్కిచెప్పారు. ఇదే పర్యటనలో భాగంగా రూ.24,000 కోట్ల విలువైన పలు 2లో..

## దేశంలో 1000 దాటిన కరోనా కేసులు


### క్యాన్సర్ రోగులు, రోగనిరోధక శక్తి తక్కువ ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి



మన గళం, న్యూఢిల్లీ : భారతదేశంలో కరోనా వైరస్ కేసులు మళ్లీ పెరుగుతుండటంతో ప్రజల్లో కొంత ఆందోళన నెలకొంది. గత వారం రోజులుగా కేరళ, మహారాష్ట్ర, ఢిల్లీ, గుజరాత్, తమిళనాడు, కర్ణాటక వంటి పలు రాష్ట్రాల్లో కొత్త కేసులు నమోదవుతున్నాయి. దేశంలో పాజిటివ్ కేసుల సంఖ్య వెయ్యి దాటింది. ఈ నేపథ్యంలో, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ 2లో..

# పవన్ కల్యాణ్ సినిమా ఆపే దమ్ము ఎవరికి లేదు





- జూన్ 1 నుంచి థియేటర్ల మూసివేత అంటూ ప్రచారం
- పవన్ కల్యాణ్ సినిమాను అడ్డుకోవడానికే అంటూ ప్రచారం
- భగ్గుమన్న పవన్ కల్యాణ్, కందుల దుర్గేశ్
- నేడు ప్రెస్ మీట్ పెట్టి వివరణ ఇచ్చిన దిల్ రాజు

మన గళం, అమరావతి : జూన్ 1వ తేదీ నుంచి తెలుగు రాష్ట్రాల్లో థియేటర్లు మూసివేయాలని ఎగ్జిబిటర్లు నిర్ణయించారంటూ ఇటీవల వార్తలు రావడం, దీనిపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడం, ఏపీ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్ ఈ అంశంపై ప్రత్యేకంగా దృష్టి సారించడం తెలిసిందే. పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై నిన్న ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ మీడియా ముందుకు వచ్చి తన స్పందన తెలియజేశారు. నేడు, మరో ప్రముఖ నిర్మాత దిల్ రాజు మీడియా సమావేశం నిర్వహించి ఈ వ్యవహారంపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. జూన్ 1 నుంచి థియేటర్ల మూసివేత అనేది దుష్ప్రచారం మాత్రమేనని స్పష్టం చేశారు. పవన్ కల్యాణ్ గారి సినిమాలు ఆపే దమ్ము, ధైర్యం ఎవరికీ లేవని అన్నారు. ఎగ్జిబిటర్లకు సంబంధించిన వ్యవహారం పక్కదారి పట్టి, పవన్ కల్యాణ్ సినిమాను టార్గెట్ చేస్తున్నారు అనే కోణంలో తప్పుడు ప్రచారం జరిగిందని దిల్ రాజు వివరించారు. ఇందులో తన పేరు ప్రత్యక్షంగా ఎక్కడా వినిపించకపోయినా, పరోక్షంగా తన గురించి చర్చించుకుంటున్నారని అందరూ 2లో..



### సముద్ర తీరంలో

## డేంజర్ బెల్...!

మన గళం, ఇంటర్నెట్ డెస్క్: కేరళ కోచి తీరంలో రెడ్ అలర్ట్. అక్కడి సముద్ర జలాలు విషతుల్యం కాబోతున్నాయి. సముద్ర జీవుల మనుగడే ప్రశ్నార్థకం కాబోతోంది. కారణం..ఓ ఓడ. శనివారం సాయంత్రం లెబీరియాకు చెందిన ఓభారీ నౌక మునిగిపోయింది. ఆనౌకలో ఉన్న కంటైనర్లన్నీ సముద్రంలో మునిగిపోయాయి. ఇప్పుడు ఆందోళన మునిగిన 2లో..

### కూటమి ప్రభుత్వానికి

## రోజా సవాల్



మన గళం, అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వంపై మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు రోజా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు మేలు చేసే పథకాలను నిలిపివేశారని, రాష్ట్రంలో అప్పులు, అక్రమాలు, అరాచకాలు పెరిగిపోయాయని ఆమె ఆరోపించారు. ఎన్నికలకు ముందు ఎన్నో 2లో..



### వాతావరణ శాఖ

## హెచ్చరిక

మన గళం, హైదరాబాద్ : హైదరాబాద్ వాతావరణ శాఖ తెలంగాణ ప్రజలకు హెచ్చరికలు జారీ చేసింది. రానున్న మూడు రోజుల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అతి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. 27,28,29 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఉత్తర తెలంగాణపై ద్రోణి కొనసాగుతున్న నేపథ్యంలో సోమవారం నుంచి గురువారం వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజమాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో పలుచోట్ల భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. సోమవారం వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూ బ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, 2లో..

## నిందితుల కస్టడీపై కోర్టు కీలక నిర్ణయం

### తీర్పును మే 29వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు కోర్టు ప్రకటించింది

మన గళం, విజయవాడ : మద్యం కుంభకోణం కేసులో ముద్దాయిల కస్టడీ పిటిషన్‌పై ఏసీబీ కోర్టు.. తన తీర్పును వాయిదా వేసింది. మే 29వ తేదీకి ఈ తీర్పును వాయిదా వేస్తున్నట్లు కోర్టు సోమవారం వెల్లడించింది. మద్యం కుంభకోణంలో నిందితులను తమ కస్టడీకి అప్పగించాలంటూ ఏసీబీ కోర్టులో సోమవారం ఉదయం వాదనలు జరిగాయి. వాదనలు విన్న కోర్టు... సాయంత్రం తీర్పు వెలువరిస్తామని తెలిపింది. దీంతో తీర్పును రిజర్వు చేసింది. కానీ



2లో..

తీర్పును మే 29వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు కోర్టు ఆ తర్వాత ప్రకటించింది.

మద్యం కుంభకోణం కేసులో కసిరెడ్డి రాజశేఖరరెడ్డి కీలక సూత్రదారంటూ వైసీపీ మాజీ నేత,

## వైసీపీ హయాంలో నారా లోకేష్ ధైర్యంగా పోరాడారు

మన గళం, అమరావతి : మంత్రి నారా లోకేష్‌కు టీడీపీని ముందుకు నడిపించే లక్షణాలు ఉన్నాయని తెలుగుదేశం సీనియర్ నేత, పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు అశోక్ గజపతి రాజు వ్యాఖ్యానించారు. వైసీపీ నేతలు కావాలనే నారా లోకేష్‌పై 2019కు ముందు దుష్ప్రచారం చేశారని మండిపడ్డారు. వైసీపీ హయాంలో లోకేష్ ధైర్యంగా పోరాడారని గుర్తుచేశారు.




2లో..

### వైఎస్సార్ జిల్లా

## పేరు మార్పు




మన గళం, అమరావతి : వైఎస్సార్ జిల్లా పేరును మారుస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. వైఎస్సార్ 2లో..

# ఆ ఫొటోలు చూస్తేనే రక్తం మరిగిపోతుంది

మొదటిపేజీ తరువాయి
అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. "విభజన తర్వాత, కొత్తగా ఏర్పడిన దేశానికి (పాకిస్థాన్) ఒకే ఒక లక్ష్యం ఉంది... భారతదేశాన్ని ద్వేషించడం, మన పురోగతిని ఆపడానికి ప్రయత్నించడం. కానీ మనకు ఒకే ఒక లక్ష్యం ఉంది... ముందుకు సాగడం, పేదరికాన్ని నిర్మూలించడం, వికసిత భారత్‌ను నిర్మించడం" అని ప్రధాని మోదీ అన్నారు. "మన సాయుధ బలగాలు బలంగా ఉన్నప్పుడే నిజమైన అభివృద్ధి చెందిన భారతదేశం సాధ్యమవుతుంది. ఆర్థిక వ్యవస్థ కూడా పటిష్టంగా ఉండాలి. ఆ దిశగా మేం పూర్తి అంకితభావంతో, దృఢ నిశ్చయంతో నిరంతరం పనిచేస్తున్నాం" అని ఆయన తెలిపారు. పహల్గామ్ ఘటనను ప్రస్తావిస్తూ, "మన సోదరీమణుల సిందూరాన్ని ఎవరైనా తుడిచివేయాలని చూస్తే, వారి అంతు చూస్తాం. అందుకే ఆపరేషన్ సిందూర్ కేవలం సైనిక చర్య మాత్రమే కాదు. ఇది మన భారతీయుల సంస్కృతి, మనోభావాలకు నిదర్శనం" అని మోదీ భావోద్వేగంతో ప్రసంగించారు. "మాతృభూమిని, మానవత్వాన్ని కాపాడేందుకు మా తపస్సు, త్యాగానికి ఈ ప్రాంతం నిదర్శనం. జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రవాదులు చేసిన దానికి భారత్ మౌనంగా ఉంటుందా? మోదీ మౌనంగా ఉంటాడా? ఆ ఉగ్రవాదులు 140 కోట్ల మంది భారతీయులను సవాలు చేశారు. అందుకే, దేశ ప్రజలు నాకు అప్పగించిన ప్రధాన సేవకుడి బాధ్యతను నేను నిర్వర్తించాను" అని ఆయన వివరించారు.

# వైఎస్సార్ జిల్లా పేరు మార్పు

మొదటిపేజీ తరువాయి
కడప జిల్లా పేరును కడప జిల్లాగా మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీనికి సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయాలని ప్రభుత్వం జీఓలో పేర్కొంది. వైఎస్సార్ జిల్లాకు కడప పేరును కలపాలని గతంలోనే రాష్ట్ర మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది. కాగా 2010లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కడప జిల్లాకు వైఎస్సార్ కడప జిల్లాగా పేరు పెట్టిన విషయం తెలిసిందే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేరు మీద ఆయన సొంత జిల్లాకు పేరు పెట్టారు. కానీ, ఇప్పుడు ఆ పేరును తొలగిస్తూ కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

# నిందితుల కస్టడీపై కోర్టు కీలక నిర్ణయం

మొదటిపేజీ తరువాయి
మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి బహిరంగంగా మీడియా ముందు ప్రకటించారు. దీంతో అతడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఆ క్రమంలో మారు పేరుతో గోవా నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్టులో దిగిన అతడిని ఏపీ పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం అతడిని ఆంధ్రప్రదేశ్‌కు తరలించి.. సిట్ పోలీసులు విచారించారు. అతడు చెప్పిన ఆధారాలతో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డితోపాటు మాజీ సీఎం వైఎస్ జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డిని అరెస్ట్ చేశారు. వారిని సైతం విచారించారు. ఇక ఇదే కేసులో బాలాజీ గోవిందప్ప కూడా అరెస్టయ్యారు.

వీరిని తమ కస్టడీకి అప్పగించాలంటూ ఏసీబీ కోర్టులో సిట్ అధికారులు పిటిషన్ దాఖలు చేశారు.



అలాగే ఈ కేసులో కీలక సూత్రధారి కసిరెడ్డి రాజశేఖరరెడ్డిని సైతం మరోసారి తమ కస్టడీకి అప్పగించాలంటూ వారు కోర్టును కోరారు. ఆ క్రమంలో సోమవారం ప్రభుత్వం తరపు న్యాయవాది, సిట్ తరపు న్యాయవాదితోపాటు నిందితుల తరపు న్యాయవాది కోర్టులో తమ వాదనలు వినిపించారు. దీంతో నిందితులను సిట్‌కు అప్పగించడంపై మే 29వ తేదీన తీర్పు వెలువరిస్తామని ఏసీబీ కోర్టు స్పష్టం చేసింది. జగన్ ప్రభుత్వ హయాంలో జే బ్రాండ్ మద్యం విక్రయాలు జోరందుకున్నాయి. ఈ మద్యం తాగి వందలాది మంది ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. పలువురు మరణించారు కూడా. తమ పార్టీ అధికారంలోకి వస్తే.. ఈ మద్యం మాఫియాపై విచారణ జరుపుతామని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చారు. దీంతో 2024 మే , జూన్ మాసాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆంధ్ర ఓటరు.. కూటమిలోని పార్టీలకు పట్టం కట్టాడు. దీంతో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. ఈ మద్యం వ్యవహారంపై ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సిట్) విచారణకు ఆదేశించింది.


# దేశంలో 1000 దాటిన కరోనా కేసులు

మొదటిపేజీ తరువాయి
రీసెర్చ్ (ఐసీఎంఆర్) డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజీవ్ బహల్ కీలకమైన సూచనలు చేశారు. కరోనా కొత్త వేరియంట్ల గురించి ఎక్కువగా భయపడాల్సిన అవసరం లేదని, అయితే ప్రజలందరూ అప్రమత్తంగా ఉండటం చాలా ముఖ్యమని ఆయన నొక్కి చెప్పారు. ప్రస్తుత పరిస్థితిని ప్రభుత్వం మరియు ఇతర సంబంధిత ఏజెన్సీలు నిశితంగా గమనిస్తున్నాయని డాక్టర్ బహల్ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా, క్యాన్సర్ రోగులు లేదా రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు ఎలాంటి ఇన్ఫెక్షన్ బారిన పడకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈరోజు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసిన సమాచారం ప్రకారం, దేశవ్యాప్తంగా మొత్తం 1,009 క్రియాశీల కొవిడ్ కేసులు ఉన్నాయి. గత వారం వ్యవధిలో కొత్తగా 750 మందికి కరోనా సోకినట్లు వెల్లడించింది.



# వాతావరణ శాఖ హెచ్చరిక

మొదటిపేజీ తరువాయి
నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురుసే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. మంగళవారం పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశముందని తెలిపింది. ఈ అల్పపీడనం కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు రోజులు వర్షాలు పడతాయని వెల్లడించింది. అంతేకాదు.. ఈ నెల 27వ తేదీన ఉత్తర బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని స్పష్టం చేసింది. 29వ తేదీలోగా అల్పపీడనం బలపడే సూచనలు ఉన్నాయని పేర్కొంది. ఈ నేపథ్యంలో మే చివరి వారంలో దక్షిణ భారత దేశంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంది. ఆంధ్రప్రదేశ్ మీద ఈ అల్పపీడన ప్రభావం పడనుంది. ఇక, మే 26, 27, 28, 29 తేదీల్లో ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. కోస్తాంధ్రలోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.



# కేరళ సముద్ర తీరంలో డేంజర్ బెల్...!

మొదటిపేజీ తరువాయి
ఓడగురించో.. లేక కంటైనర్ల మునిగడంతో వచ్చిన నష్టం కాదు.. కంటైన ర్లలో ఉన్న ప్రమాదకరమైన రసాయనాలు సముద్రంలో కలిశాయి. ఆరసాయనాలు ఎంతమోతాదులో సముద్రజ లాలను విషతుల్యం చేశాయో ఇంకా తెలియ రాలేదు కానీ ప్రమాదం మాత్రం ఊహించనంత ఉండబోతోందన్న టెన్షన్ పట్టుకుంది కేరళ తీరప్రాంతవాసులకు. అటు అధికారులకు. కేంద్ర రాష్ట్రప్ర భుత్వాలకు ఇంతకూ భయపడేంత డేంజర్ కెమికల్ ఆ ఓడలో ఏముంది? లైబీరియాకు చెందిన మీాజ 3 కార్గో నౌక శనివారం సాయంత్రం కొచ్చికి రావాల్సి ఉంది. అయితే నిన్న సాయంత్రం వాతావరణం అత్యంత ప్రమాద కరంగా ఉంది. అరేబియా సముద్రంలో భారీ తుఫాను, ఈదురు గాలులు ఆఓడను చుట్టుముట్టాయి. కొచ్చికి 38నాటికల్ మైళ్లదూరంలో ఓడ భయం కరమైన తుఫానులో చిక్కుకుపోయింది. సాయంత్రం 4.30గంటలకు ఒక్కసా రిగా ఈదురుగాలుల తీవ్రతకు ఓ పక్కకు ఒరిగిపోయింది. వెంటనే నౌక సిబ్బంది మన ఇండియన్ కోస్ట్‌గార్డ్స్‌కు సమాచారం అందించారు. వెంటనే అలర్ట్ అయిన మన కోస్ట్‌గార్డ్ సుజాతతో ఓడలోని సిబ్బందిలో 18మందిని రక్షించి..తీరప్రాంతానికి తీసుకొచ్చింది. ఇంకా ముగ్గురు షిప్‌లోనే చిక్కుకుపోయారు. బలమైన ఈదురుగాలలకు రెస్క్యూ ఆపరేషన్‌కు తీవ్ర అడ్డంకిగా మారాయి. ఈదురుగాలలుకు షిప్‌లోని కంటైనర్లు ఒక్కొక్కటిగా సముద్రంలో పడసాగాయి. రాత్రి 9గంటలకు ఓడ పూర్తిగా సముద్రంలో మునిగిపోయే పరిస్థితికొచ్చింది. దీంతో మిగతా ముగ్గురిని అతికష్టం మీద ఇండియన్ కోస్ట్‌గార్డ్స్ రక్షించగలిగారు. రాత్రి 11గంటల వరకు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగింది. మొత్తం ఓడలో 24మంది సిబ్బంది ఉన్నారు.

# కల్యాణ్ సినిమాలు ఆపే దమ్ము ఎవరికీ లేవు

మొదటిపేజీ తరువాయి
అనుకుంటున్నారని తెలిపారు.

పవన్ కల్యాణ్ సినిమా ఆపాలన్న ఆలోచన ఎవరికీ రాదని, సినిమా థియేటర్లు మూసివేయడం అనేది జరగని పని అని స్పష్టం చేశారు. నా 30 ఏళ్ల సర్వీసులో థియేటర్లు మూసివేయడం అనేది ఇప్పటిదాకా చూడలేదు అని అన్నారు. కొన్ని సమస్యలు పరిష్కరించుకోవడానికి షూటింగులు ఆపుకున్నామే కానీ, ఇలా థియేటర్ల మూసివేత వరకు ఎప్పుడూ వెళ్లలేదని తెలిపారు. ఈ ఎపిసోడ్ అంతా పవన్ సినిమాను అడ్డుకోవడం కోసమే అన్నట్టుగా మారిపోయిందని, ఇదే కోణంలో ప్రభుత్వాలకు కూడా సమాచారం వెళ్లిందని, ఇందులో ఎవరి ప్రయోజనాలు ఇమిడి ఉన్నాయో కానీ, వారు భక్తితోనే, భయంతోనే తప్పుడు సమాచారం చేరవేశారని దిల్ రాజు ఆరోపించారు. ఇదే అంశంలో ఏపీ మంత్రి దుర్గేశ్ గారు తనతో మాట్లాడారని, థియేటర్లు మూసివేయరని ఆయనకు అప్పుడే చెప్పానని వెల్లడించారు. ఇటీవల సినీ పరిశ్రమకు సంబంధించిన జాయింట్ మీటింగ్ లోనే థియేటర్ల అంశంపై స్పష్టత వచ్చిందని, ఈలోపే కొందరు ప్రభుత్వాలకు తప్పుడు సమాచారం అందించడం వల్ల ఇది వివాదం రూపుదాల్చిందని దిల్ రాజు పేర్కొన్నారు. మే 30న భైరవం, జూన్ 5న కమల్ హాసన్ గారి సినిమా, జూన్ 12 పవన్ కల్యాణ్ గారి సినిమా, జూన్ 20 కుబేర సినిమాలు ఉన్నాయి... జులై, ఆగస్టులో కూడా కొత్త చిత్రాలు వస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఎవరైనా థియేటర్లు మూసివేసుకుంటారా? అని ప్రశ్నించారు. అలా చేస్తే ఎగ్జిబిటర్లకే కదా నష్టం అని అన్నారు.



సినిమా ప్రదర్శనలకు సంబంధించి పర్సంటేజి విధానం కావాలని ఎగ్జిబిటర్లు ఫిలిం చాంబర్ కు లేఖ ఇచ్చారని, అయితే, ఏం మాట్లాడితే ఏం జరుగుతుందో అని మా వాళ్లు భయపడ్డారని దిల్ రాజు వెల్లడించారు. పర్సంటేజి విధానం ఉంటే బాగుంటుందని కొందరు చెప్పారని, అదే సమయంలో పర్సంటేజికి సంబంధించి ఎగ్జిబిటర్లకు కొన్ని ఇబ్బందులు ఉన్నాయని వివరించారు. కొందరు ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లు తూర్పు గోదావరి జిల్లాలో సమావేశమయ్యారని తెలిపారు. గత ఆరు నెలలుగా వారికి వస్తున్న రెవెన్యూ గురించి అడిగామని అన్నారు. ఎగ్జిబిటర్లకు ఏం కావాలో అడగడంలో తప్పులేదని తెలిపారు.

# కూటమి ప్రభుత్వానికి రోజా సవాల్

మొదటిపేజీ తరువాయి
హామీలు గుప్పించి, ఇప్పుడు వాటిని నెరవేర్చకుండా చేతులెత్తేశారని ప్రభుత్వంపై ఆమె మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ నిర్వహించబోయే మహానాడును ఉద్దేశించి కూడా రోజా ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తామని మహానాడులో ఒక తీర్మానం చేయగలరా? అంటూ ఆమె సవాల్ విసిరారు. ఇచ్చిన హామీలలో కనీసం ఒక్కటైనా నెరవేర్చినట్లు ప్రజలతో చెప్పించగలరా? అని ప్రశ్నించారు. ఈ విషయంపై చర్చించేందుకు మంగళగిరి, కుప్పం, పిఠాపురం, హిందూపురం.. ఇలా ఎక్కడికి రమ్మన్నా తాను వస్తానని రోజా సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకునే దమ్ము, ధైర్యం ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉందా? అని నిలదీశారు.

# వైసీపీ హయాంలో నారా లోకేష్ ధైర్యంగా పోరాడారు

మొదటిపేజీ తరువాయి
లోకేష్ లీడర్‌గా నిరూపించుకున్నారని ఉద్ఘాటించారు. తెలుగుదేశంతోనే ఏపీ భవిష్యత్తు ముడిపడి ఉందని అశోక్ గజపతి రాజు చెప్పుకొచ్చారు. ఇవాళ(సోమవారం) ఏబీఎన్‌తో అశోక్ గజపతి రాజు మాట్లాడారు. కాలంతో పాటు మార్పు అనివార్యమని.. మానవ జీవితంతో పాటు టీడీపీలో కూడా మార్పు రావాలని సూచించారు. టీడీపీ వ్యవస్థాపకుడు దివంగత నేత నందమూరి తారకరామారావు తెలుగువారి ఆత్మగౌరవం కోసం పాటుపడ్డారని అన్నారు. తెలుగువారికి ప్రపంచవ్యాప్తంగా ఎన్టీఆర్ గుర్తింపు తీసుకువచ్చారని ఉద్ఘాటించారు. చంద్రబాబుతో పాటు తాము అందరం పార్టీను వైసీపీ నుంచి కాపాడామని అన్నారు. చంద్రబాబు విజనరీ ఉన్ననేత.. ఆయన పార్టీను ముందుకు నడిపారని కొనియాడారు అశోక్ గజపతి రాజు. ఐటీలో చంద్రబాబు చాలా మార్పులు తీసుకువచ్చారని అశోక్ గజపతి రాజు ప్రశంసించారు. యువతకు ఆత్మవిశ్వాసం కల్పించారని అన్నారు. చంద్రబాబు చాలా సంక్షోభాలను కూడా ఎదుర్కొన్నారని.. విలువలను కాపాడుతూ పోరాటం చేశారని గుర్తుచేశారు. కార్యకర్తలు కూడా అనేక త్యాగాలు చేశారని ఉద్ఘాటించారు. జగన్ పాలనలో వైసీపీ నేతలకు ఎదురు నిలబడి కార్యకర్తలు ప్రాణాలు ఇచ్చారని, వారి విలువైన సమయం టీడీపీ కోసం కేటాయించారని కొనియాడారు. విలువలు, ధర్మాన్ని కూడా కాపాడుకుంటూ కార్యకర్తలను కలుపుకొని వెళ్తే పార్టీ భవిష్యత్తు బాగుంటుందని అన్నారు అశోక్ గజపతి రాజు.యువత, మహిళలు పార్టీలోకి ఎక్కువగా రావాలని... అందుకు అందరం కృషిచేయాలని అశోక్ గజపతి రాజు పిలుపునిచ్చారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

## మహానాడు కు జిల్లా నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలి

**- ప్రతి కార్యకర్త సేవాదృక్పథంతో, అంకితభావంతో మహానాడును విజయవంతం చేయడానికి కృషి చేయాలి**
**- ఎంపీ బస్తిపాటి నాగరాజు**



మన గళం,కర్నూలు రూరల్ : ఈ నెల 27,28,29 వ తేదీల్లో మూడు రోజుల పాటు కడపలో జరిగే మహానాడు కార్యక్రమానికి కర్నూలు జిల్లా నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున్న తరలి రావాలని ఎం.పి బస్తిపాటి నాగరాజు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.. కార్యకర్తలకు పెద్ద పీట వేయడంతోపాటు పలు చరిత్రాత్మక నిర్ణయాలకు మహానాడు వేదికగా నిలవనుందన్నారు...ప్రదానంగా రాయలసీమ అభివృద్దే లక్ష్యంగా మహానాడు లో ప్రత్యేకంగా చర్చించనున్నట్లు తెలిపారు ..ప్రతి కార్యకర్త సేవాదృక్పథంతో, అంకితభావంతో మహానాడును విజయవంతం చేయడానికి కృషి చేయాలని ఎం.పి నాగరాజు కోరారు.

మన గళం,కర్నూలు రూరల్ : ఈ నెల 27,28,29 వ తేదీల్లో మూడు రోజుల పాటు కడపలో జరిగే మహానాడు కార్యక్రమానికి కర్నూలు జిల్లా నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున్న తరలి రావాలని ఎం.పి బస్తిపాటి నాగరాజు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.. కార్యకర్తలకు పెద్ద పీట వేయడంతోపాటు పలు చరిత్రాత్మక నిర్ణయాలకు మహానాడు వేదికగా నిలవనుందన్నారు...ప్రదానంగా రాయలసీమ అభివృద్దే లక్ష్యంగా మహానాడు లో ప్రత్యేకంగా చర్చించనున్నట్లు తెలిపారు ..ప్రతి కార్యకర్త సేవాదృక్పథంతో, అంకితభావంతో మహానాడును విజయవంతం చేయడానికి కృషి చేయాలని ఎం.పి నాగరాజు కోరారు.

## బస్టాండ్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి

**- బస్టాండ్ లో ప్రయాణీకులకు తాగునీటి వసతి ఏర్పాటు చేయాలి**
**- రెండు ప్లాట్ ఫామ్ లకు ఒక మినరల్ వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయండి**
**- టాయిలెట్ లను శుభ్రంగా ఉంచాలి**
**- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

మన గళం,కర్నూలు కొత్తబస్టాండ్ : బస్టాండ్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఏపీఎస్ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ను ఆదేశించారు. గురువారం సాయంకాలం స్థానిక ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ లో ఉన్నటువంటి మౌలిక సదుపాయాలను, పార్కింగ్ ను, హొటల్ లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఏపీఎస్ఆర్టీసీ ఎంట్రన్స్ వద్ద ఉన్న హొటల్ కి వచ్చినవారు వాహనాలను ఎలా పడితే అలా పార్కింగ్ చేయకుండా తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం ను ఆదేశించారు.. బస్టాండ్ పరిసరాలలో పరిశుభ్రత లేదని, పారిశుధ్యం మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్టేషన్ మేనేజర్ ను ఆదేశించారు.. బస్టాండ్ లో ఉన్నటువంటి ప్లాట్ఫామ్ లను పరిశీలిస్తూ అక్కడే ఉన్న ప్రయాణికురాలుతో మాట్లాడుతూ మీరు ఎక్కడికి వెళ్లాలని ప్రశ్నించగా?? నంద్యాల కి వెళ్లాలని సమాధానం ఇస్తూ తనకి నంద్యాల వెళ్లే బస్సు ఏ ప్లాట్ ఫామ్ లో ఉంటుందని తెలియదని కలెక్టర్ కి వివరించారు.. చదువురాని ప్రయాణికుల కొరకు వారు వెళ్లాల్సిన బస్సు ఏ ప్లాట్ ఫామ్ లో ఉందని తెలియజేసే విధంగా ఒక మార్గదర్శకుని ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏపీఎస్ఆర్టిసి ఆర్ఎం ను ఆదేశించారు.. అదే విధంగా సైనేజ్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు.. బస్టాండ్ లో ఉన్న డ్రింకింగ్ వాటర్ మరియు కూల్ డ్రింక్ షాపులను సందర్శిస్తూ వాటర్ బాటిల్ పేరు కిన్లి కాకుండా కిన్స్ లీ ఉందని, వాటికి ఐఎస్ఐ మార్క్ ఉందా ? లేదా?? అనే విషయాలను వెరిఫై చేయాలని, ఒరిజినల్ లేదా డూప్లికేటా అని పరిశీలించాలని కలెక్టర్ కర్నూలు ఆర్డీవో , అర్బన్ తహసిల్దార్ లను ఆదేశించారు. ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అందుకు అవసరమైన నోట్ కర్నూల్ మున్సిపల్ కమిషనర్ కు ఇవ్వాలని కలెక్టర్ ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం ను ఆదేశించారు..బస్టాండ్లో ఉన్న టాయిలెట్ లను పరిశీలిస్తూ, పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దుర్వాసన రాకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లడంతో పాటు ఫినాష్తలిన్ బాల్స్ ఉంచాలని, అదే విధంగా ఇండియన్,



వెస్టర్న్ కమోడ్ లు కొత్తవి ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం ను ఆదేశించారు.. ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసే విధంగా కర్నూల్ మున్సిపల్ కమిషనర్ ద్వారా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం ను ఆదేశించారు.ప్రయాణికులకు త్రాగునీటి ఇబ్బంది లేకుండా రెండు ప్లాట్ ఫామ్ లకు కలిపి ఒక మినరల్ వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం ను ఆదేశించారు. బస్టాండ్ లో ఉన్న ఉచిత మినరల్ వాటర్ ఛాంబర్ ను పరిశీలిస్తూ ఈ విధంగా అపరిశుభ్రతగా ఉంటే ఏ ప్రయాణికుడూ నీళ్లు తాగరని, కనీసం ట్యాప్ లు కూడా సరిగ్గా లేవని, వీటిని సరైన రీతిలో మైంటైన్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం ను, ఈఈ ని ఆదేశించారు. బస్టాండ్ ప్లాట్ ఫామ్ లో పైకప్పు పెచ్చులు ఊడడం గమనించిన కలెక్టర్ వాటిని వెంటనే మరమ్మతులు చేయించాలని కలెక్టర్ ఏపీఎస్ఆర్టీసీ ఈఈ ని ఆదేశించారు...ప్లాట్ఫామ్ 1 దగ్గర ఏర్పడిన గుంతను పూడ్చివేయాలని కలెక్టర్ ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం ను ఆదేశించారు. అనుపమ టిఫిన్ సెంటర్ లో ఉన్న భోజనాల ధరల పట్టికను కలెక్టర్ పరిశీలించారు.. బస్టాండ్ లోపల ఉన్న ఆర్టీసీ డిపోను సందర్శిస్తూ డిపో నుండి బయటకు వెళ్లే సమయంలో బ్రీత్ అనలైజర్ ద్వారా బస్సు సిబ్బందికి పరీక్షలు నిర్వహించాలన్నారు.. బస్టాండ్ లోపల ప్లాట్ ఫామ్ 9 నుండి బెంగళూరు హైవే రోడ్డుకి లింక్ చేసే విధంగా రోడ్డుని వేయించాలని ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం ను కలెక్టర్ ఆదేశించగా అందుకు సంబంధించిన ప్రతిపాదనలు హెడ్ క్వార్టర్స్ లో ఉన్నాయని కలెక్టర్ కి వివరించారు.. ఈ అంశం గురించి ఆర్టీసీ ఎండీతో మాట్లాడతానని కలెక్టర్ తెలిపారు.

## మనిషి జీవితంలో యోగా భాగం కావాలి

**- జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య**

మన గళం,కర్నూలు కలెక్టరేట్ : మనిషి జీవితంలో యోగాను ఒక భాగం చేసుకోవాలని, యోగా చేయడం వల్ల ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం లభిస్తుందని జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య పేర్కొన్నారు.. సోమవారం ఉదయం యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఓర్వకల్లు మండలం సోమయాజులపల్లి గ్రామం బ్రహ్మ కుమారి మ్యూజియం లో యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జూన్ 21న విశాఖపట్నం లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటారన్నారు. జిల్లాలో మే 21వ తేదీ నుండి జూన్ 21వ తేదీ వరకు యోగాంధ్ర 2025 క్యాంపెయిన్ ను నెల రోజులపాటు యోగా కార్యక్రమాలను నిర్వహించుకున్నారు.. యోగా సాధనతో మానసిక సమస్యలకు, శారీరక రుగ్మతల






నుండి విముక్తి లభిస్తుందన్నారు. ప్రతి గ్రామంలో యోగా కార్యక్రమాలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని జేసీ తెలిపారు..ఇందులో భాగంగా జిల్లా స్థాయిలో మాస్టర్ ట్రైనర్ లకు శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేయడం జరిగిందన్నారు.. మండల స్థాయిలో యోగా కాంపిటీషన్ కి సంబంధించి అధికారులు ప్రజలకు అవగాహన కల్పించి పోటీల్లో పాల్గొనేలా అవకాశం కల్పించాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ప్రజలందరినీ యోగ కార్యక్రమంలో భాగస్వామ్యులను చేస్తూ చైతన్య పరచాలని జేసీ పిలుపునిచ్చారు.అనంతరం యోగా ట్రైనర్లు కార్యక్రమానికి హాజరైన వారితో ప్రోటోకాల్ ప్రకారం యోగాసనాలు వేయించారు. కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్, జిల్లా పర్యాటక శాఖ అధికారి విజయ, సెట్కూరు సీఈఓ వేణుగోపాల్, ఎంపిడిఓ, తహసీల్దార్, రాష్ట్ర యోగా సంఘం కార్యదర్శి అవినాష్ శెట్టి, బ్రహ్మ కుమారీ లు, యోగభ్యాసకులు, అధికారులు పాల్గొన్నారు.

## ఎగ్జిక్యూటివ్ కమిటీ సమీక్ష సమావేశం



మన గళం,కర్నూలు వైద్యం : నగరంలోని స్థానిక ప్రభుత్వసర్వజన వైద్యశాలలో సోమవారం ఎగ్జిక్యూటివ్ కమిటీ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ: కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల నేషనల్ హెల్త్ మిషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించిన ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గారి ఆదేశాల మేరకు టెలిమేడిసన్ ద్వారా ఆసుపత్రులలో ఉన్న ఎస్ ఎన్ సి యు లో పని చేస్తున్న వైద్యులు , వైద్య సిబ్బంది సంబంధించిన జీతాలకు సంబంధించి పీడియాట్రిక్స్ హెచ్.ఓ.డి.,సీఎస్ఆర్ఎంఓ పరిశీలించి వారి సేవలను ధృవీకరించిన తర్వాతనే డిఎంహెచ్ఓ కి బిల్ ప్రాసెస్ చేయాలన్నారు. ఆసుపత్రిలోని పీడియాట్రిక్ విభాగంలోని సేవలను మరింతగా మెరుగుపరుచుకోవాలని పీడియాట్రిక్ హెచ్ ఓ డి కి తెలియజేశారు. ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు ఆదేశించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి సీఎస్ ఆర్ఎంఓ డా.వెంకటేశ్వరరావు, పీడియాట్రిక్ హెచ్ ఓ డి డా. విజయ్ ఆనంద్ బాబు, పీడియాట్రిక్ వైద్యులు, డా.రవీంద్రనాథ్ రెడ్డి, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్, డా.కిరణ్ కుమార్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ఓట్లు వేసి ఎన్నుకున్న ప్రభుత్వాలు ప్రజల కోసమా ? కార్పొరేట్ల కోసమా ?

మన గళం,కర్నూలు సిటి : ప్రజలు ఎన్నికలలో ఓట్లు వేసి ప్రజాప్రతినిధులు ఎన్నుకొని ప్రభుత్వాన్ని నడపమని శాసనసభకు పంపించిన ప్రజలకు సేవ చేయడం మానుకొని కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్నారని సిపిఎం నాయకులు తెలిపారు ఈరోజు కర్నూలు కార్పొరేషన్ 35 వ వార్డు చింతలముని నగర్ ఈశ్వరప్ప నగర్ లలో మా ఇంటికి స్మార్ట్ మీటర్ వద్దు పాత మీటర్ ఉండాలని సిపిఎం పార్టీ వేసిన స్టిక్కర్లు ప్రతి ఇంటికి కరిపించడం జరిగింది దీనిని ప్రజల నుండి విశేష స్పందన లభించింది మాకు స్మార్ట్ మీటర్ వద్దు పాత మీటరే ఉండాలని ప్రజలు సిపిఎం నాయకులు దృష్టికి తెచ్చారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు కె సుధాకరప్ప నగర కమిటీ సభ్యులు బి రామకృష్ణ మాట్లాడుతూ ఎన్నికల ముందు రాజకీయ నాయకులు అనేక వాగ్దానాలు కురిపిస్తూ ప్రజలను నమ్మిస్తూ ఓట్లు వేయించుకోవడం పరిపాటిగా మారిందని అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలను మర్చిపోవడం పట్టించుకోకపోవడం ఏమిటని వారు ప్రశ్నించారు ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన వాటిని కూడా పక్కకు పెట్టి ప్రభుత్వాలు మనల్ని పాలించడం దురదృష్టకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు పెట్టుబడిదారులకు అనుకూలంగా చట్టాలను రూపొందిస్తూ వారికి సేవలు చేయడమే పరమావధిగా మారిందని తెలిపారు ఇప్పటికే ప్రజలు నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ఇబ్బంది పడుతున్న ప్రజలపై మరిన్ని భారాలు వేయడానికి ట్రూ ఆఫ్ చార్జీలు పేరుతో స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజల పై భారాలు వేసిఇంకా ఇబ్బందులకు గురి చేసే విధానాలను మానుకోక పోతే రాబోయే కాలంలో ప్రజలు తగిన బుద్ధి చెప్పక తప్పదని వారు తెలిపారు వెంటనే స్మార్ట్ మీటర్లు పెట్టే ఆలోచనను విరమించుకోని పాత మీటర్లనే కొనసాగించాలని ట్రూ ఆఫ్ చార్జీలు రద్దు చేయాలని అత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని వారు డిమాండ్ చేశారు కార్యక్రమంలో జె శ్రీనివాసులు బి పరమేష్ యం లక్ష్మన్న సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు



**- సిపిఎం నేతల విమర్శ**

# ఖరీఫ్ లో రైతులకు సరిపడా అన్ని రకాల విత్తనాలు 50% సబ్సిడీతో ఇవ్వాలి

- నకిలీ విత్తనాలను అరికట్టాలి.
- ఎరువులను ఎమ్మార్పీ రేటుకు అమ్మాలి.
- జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించిన ఏపీ రైతు సంఘం.



మన గళం,కర్నూలు కలెక్టరేట్ : 2025 26 సంవత్సరములో ఖరీఫ్ సీజన్ కు అవసరమైనన్ని అన్ని రకాల విత్తనాలు 50% సబ్సిడీతో ఇవ్వాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో కలెక్టర్ రంజిత్ భాషకు ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి. రామకృష్ణ, జిల్లా నాయకులు ఆంజనేయులు కలసి వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం రుతుపవనాలు ముందుగానే వస్తున్నాయి దీనికి అనుగుణంగా రైతులందరూ విత్తనాలు వేయడం కోసం సాగుకు సిద్ధం చేశారు ఇప్పటికే కొన్ని ప్రాంతాలలో పత్తి కందులు రకరకాల విత్తనాలు నాటు వేశారు కర్నూలు జిల్లాలో అత్యధికంగా పత్తి పంట సాగు చేసే పరిస్థితి ఉంది ఆ తర్వాత మొక్కజొన్న కందులు వేరుశనగ టమేటా ఉల్లి తదితర పంటలు విస్తారంగా సాగు చేసే అవకాశం ఉంది గత సంవత్సరం పొగాకు కూడా కొన్ని మండలాల్లో విస్తృతంగా వేశారు ప్రభుత్వం ఆలోచించి రైతులకు అవసరమైన విత్తనాలు అందులో నాణ్యమైన విత్తనాలు సరిపడా విత్తనాలు 50 శాతం సబ్సిడీతోని ఇచ్చి ఆదుకోవాలి ఎందుకంటే గత రెండు సంవత్సరాలుగా కరువుతోని రైతులు ఇబ్బంది పడినటువంటి పరిస్థితి ఈ పరిస్థితులలో ఈ సంవత్సరం సాగు చేయడానికి అనుగుణంగా విత్తనాలు ఎరువులు రైతులకు సబ్సిడీతోని ఇవ్వాలి అని వారు డిమాండ్ చేశారు. అంతేకాక ఎరువులను ఫర్టిలైజర్ షాప్ వారు ఎమ్మార్పీ రేట్లకే అమ్మాలి రైతులకు ఏమీ అవసరము ఆ ఎరువులు మాత్రమే ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు ఈ మధ్యలో కొన్ని షాపులు ఉదాహరణకు మన గ్రోమోర్ డి ఏ పి అడుగుతే 14 :35 కూడా తీసుకుంటే ఇస్తామని చెప్పడం చాలా అన్యాయమని వారు వాపోయారు ఈ విషయాన్ని సంబంధిత అధికారులకు తెలియజేశామని చెప్పారు. వీటిని అరికట్టే బాధ్యత వ్యవసాయ శాఖ వారిదేనని వారు తెలిపారు కాబట్టి నాణ్యమైన విత్తనాలు ఇవ్వాలి అవసరమైన విత్తనాలు అన్ని రకాల విత్తనాలు 50% సబ్సిడీతో ఇవ్వాలి నకిలీ విత్తనాలను అరికట్టాలి ఎరువులు రైతులకు అవసరమైనటువంటి మాత్రమే ఇవ్వాలని కలెక్టర్ గారి దృష్టికి తీసుకువచ్చారు కలెక్టర్ గారు వెంటనే స్పందించి నకిలీ విత్తనాలు రాకుండా గట్టిగా చర్యలు తీసుకోవాలని ఎరువులను ఎమ్మార్పీ రేటుకు అమ్మాలని రైతులకు ఏమి అవసరము అవి మాత్రమే అందజేసే టట్లు వ్యవసాయ శాఖ వారిని ఆదేశించినట్లు వారు తెలిపారు.

# గిరిజన వర్గాల అభివృద్ధికి ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్

- కర్నూలు జిల్లాలో 07 గ్రామాలు ఎంపిక
- జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా

మన గళం,కర్నూలు కలెక్టరేట్ : గిరిజన వర్గాల సామాజిక-ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పథకాన్ని అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా ఒక ప్రకటనలో పేర్కొన్నారు.. ఈ పథకం ద్వారా దేశంలోని 549 జిల్లాల్లోని 63,843 గిరిజన గ్రామాలను మార్చడం లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.. 500 లేదా అంతకంటే ఎక్కువ జనాభా కలిగిన, కనీసం 50% గిరిజన నివాసితులు కలిగిన జిల్లాల్లోని గ్రామాలలో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం, సామాజిక-ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడం ఈ పథకం లక్ష్యం అన్నారు.. వ్యక్తిగత మరియు కమ్యూనిటీ స్థాయిలో హౌసింగ్, రోడ్లు, ఎల్పిజి తదితర మౌలిక వసతుల కల్పన, వైద్య ఆరోగ్యము, పోషకాహారము,విద్య, శిక్షణ, విద్యుదీకరణ, కనెక్టివిటీ, ఆర్థిక సాధికారత లక్ష్యాలతో 17 శాఖల ద్వారా ఈ పథకాన్ని అమలు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కర్నూలు జిల్లా లో 07 గ్రామాలను ఈ పథకం కింద ఎంపిక చేయడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. మంత్రాలయం మండలం లోని పరమాన్ దొడ్డి, నెరణికి, హొళగుంద మండలం లోని హొళగుంద,కోగిలతోట, మద్దికెర మండలం లోని పెరవలి, మద్దికెర (తూర్పు), హంపా గ్రామాలను ఈ పథకం కింద అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వివరించారు.

# పెద్దపాడు వడ్లోని వంక వాగును ఆక్రమించుకున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి



- సిపియం నేతల డిమాండ్

మన గళం,కర్నూలు కలెక్టరేట్ : కర్నూలు కార్పొరేషన్ 36వ వార్డు పెదపాడు వడ్లోని వంక వాగు ను ఆక్రమించుకున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని కర్నూలు జిల్లా కలెక్టర్ పి. రంజిత్ భాష గారికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి. రాముడు. నగర నాయకులు ఎం .భాస్కర్. వార్డు కార్యదర్శి ఎం .గోపీనాథ్. యేసురాజు, భీమన్న మొదలగు వార్లతో కలిసి ప్రజల సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి. రాముడు మాట్లాడుతూ కర్నూలు కార్పొరేషన్ పరిధిలో ఉన్న 36వ వార్డు పెద్దపాడు వడ్లోని వంక సర్వే నెంబరు 128, 138 వాగు స్థలాన్ని రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించుకుని వంకను పూడ్చివేసి ప్లాట్లు వేశారని దాని కారణంగా చిన్న వర్షం వచ్చిన ఎస్సీ కాలనీలో ఉండే పేదల ఇల్లు నీట మునుగుతున్నాయని ఎస్సీ హాస్టల్ మొత్తం జలమయమవుతుందని కలెక్టర్ గారికి వివరించడం జరిగింది గతంలో కమిషనర్ గారు వంక స్థలాన్ని సర్వే చేయించి జెసిపిలతో తొవ్వించడం జరిగిందని మళ్లీ రియల్ ఎస్టేట్ వ్యాపారులు రాజకీయ నాయకుల పలుకుబడితో వాగు స్థలాన్ని పూర్తి చేశారని దాని కారణంగా ప్రజలు. ఎస్సీ హాస్టల్ విద్యార్థులు వర్షపు నీటితో ఇబ్బందులకు గురవుతున్నారని రియల్ ఎస్టేట్ వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకుని పూడ్చివేసిన వంక స్థలాన్ని పునరుద్ధరించాలని కలెక్టర్ గారికి వివరించడం జరిగింది కలెక్టర్ గారు స్పందిస్తూ వంక స్థలాన్ని ఆక్రమించుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వంక స్థలాన్ని కాపాడుతామని హామీ ఇచ్చారు.

# నగరంలో చిన్న పిల్లల బాలుర బీసీ ఎస్సీ హాస్టల్ లను పునః ప్రారంభించాలి

- ఏఐఎస్ఎఫ్ నేతల డిమాండ్



మన గళం,కర్నూలు కలెక్టరేట్ : జిల్లా హెడ్ క్వార్టర్ లోనే బాలురు చదువుకునేందుకు వసతి గృహాలను లేకపోవడం సిగ్గుచేటు కర్నూలు నగరంలో చిన్న పిల్లలు చదువుకునేకి ఒకటి నుండి పది వరకు ఎస్సీ, బీసీ,బాలుర వసతి గృహాలను తిరిగి ప్రారంభించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ కర్నూలు నగర సమితి ఆధ్వర్యంలో స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న మాట్లాడుతూ కర్నూలు నగరంలో చిన్న పిల్లలు చదువుకునేందుకు ఒక్క హాస్టల్ కూడా లేకపోవడం చాలా బాధాకరమైనటువంటి విషయమని గతంలో బీకాంప్లో బిసి డివన్టి ఎస్సి హాస్టల్లో ఉండేవని జిల్లాలో ఉన్నటువంటి సంక్షేమ అధికారులు అక్కడ రూములు సరిగా లేవని బయట రూములు తీసుకొని మరలా వసతి గృహాన్ని త్వరలో ప్రారంభిస్తామని చెప్పి ఇప్పటివరకు కూడా కనీసం ఏ రూము వెతకకుండా విద్యార్థులని గాలికి వదిలేసారని చాలామంది విద్యార్థులు వసతి గృహాలు ఉన్నాయని చెప్పేసి గ్రామీణ ప్రాంతాల నుంచి నగరానికి వస్తా ఉన్నారని కానీ నగరంలో వసతి గృహాలు లేనందువలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని ఒకటి నుండి పది వరకు బాలుర విద్యార్థులకు వసతి గృహాలు ప్రారంభిస్తే ప్రభుత్వ పాఠశాలల్లో కూడా విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని వసతి గృహాలు లేనందువలన పాఠశాలల్లో కూడా విద్యార్థుల సంఖ్య తగ్గుతావుస్తూ ఉందని ఇప్పటికైనా జిల్లా అధికారులు పేద మధ్యతరగతి విద్యార్థుల మీద ఏ మాత్రం ప్రేమ ఉన్న తక్షణమే ఒకటి నుండి పది వరకు వసతి గృహాలను ఏర్పాటు చేయాలని లేకపోతే ఏఐఎస్ఎఫ్ గా విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను కలుపుకొని సంక్షేమ భవన్ ముట్టడిస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి %ఎ%.అశోక్, నగర నాయకులు మల్లేష్, రాజు,విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కారం చేయాలి

- ఒక్క అర్జీ కూడా గడువు దాటకూడదు
- లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడకపోతే చర్యలు తప్పవు
- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



మన గళం,కర్నూలు కలెక్టరేట్ : పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కారం చేయాలని, ఒక్క అర్జీ కూడా పరిష్కారంలో గడువు దాటకూడదని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు. పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కారం చేయాలని, బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకూడదని చెప్పినప్పటికీ కూడా సర్వే శాఖలో 2 ఫిర్యాదులు బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్ళాయని, సంబంధిత సర్వేయర్లను సస్పెండ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జాయింట్ కలెక్టర్ కి సూచించారు.. అదే విధంగా ఏడి, సర్వే కి షోకాజ్ నోటీసులు ఇవ్వాలని కలెక్టర్ జాయింట్ కలెక్టర్ ను ఆదేశించారు. పిజిఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని చెప్పినప్పటికీ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని, చూడకపోతే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.. కృష్ణగిరి తహసిల్దార్ లాగిన్ లో 11 రోజుల నుండి ఒక అర్జీ, కర్నూలు అర్బన్ తహసిల్దార్ లాగిన్ లో 7 రోజుల నుండి 2 అర్జీలు, మండల సర్వేయర్ లాగిన్ లో 9 రోజుల నుండి ఒక అర్జీ, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి, కర్నూలు వద్ద ఒక అర్జీ 7 రోజుల నుండి, ఒక అర్జీ 8 రోజుల నుండి, రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ డిస్టిక్ కోఆర్డినేటర్ లాగిన్ లో 2 అర్జీలు 7 రోజుల నుండి, మున్సిపల్ కమిషనర్, ఎమ్మిగనూరు లాగిన్ లో ఒక అర్జీ 7 రోజుల నుండి, సాంఘిక సంక్షేమ శాఖ లాగిన్ లో ఒక అర్జీ 7 రోజుల నుండి, జియం పరిశ్రమల శాఖ వద్ద ఒక అర్జీ 7 రోజుల నుండి చూడకుండా ఉన్నాయన్నారు.. అధికారులు వారం రోజులు అర్జీలను చూడకుండా ఉంటే, వారికి మెమోలు జారీ చేయాలని, తదుపరి డిసిప్లనరీ యాక్షన్ తీసుకోవాలని కలెక్టర్ డిఆర్ఓ ను ఆదేశించారు.. అర్జీలు చూడకుండా ఉన్న శాఖల అధికారులతో సమీక్షలు నిర్వహించి, తగిన చర్యలు తీసుకోకవాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లను ఆదేశించారు. సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి పెండింగ్ లో ఉన్న అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 21, కర్నూలు ఆర్డీఓ వద్ద 8, పత్తికొండ ఆర్డీఓ వద్ద 8, కలెక్టరేట్ ఏఓ వద్ద 3, సర్వే ఏడి వద్ద 2, డి ఎం హెచ్ ఓ, వ్యవసాయ శాఖ, నగరపాలక సంస్థ, స్కిల్ డెవలప్మెంట్ అధికారి వద్ద 1 అర్జీ చొప్పున పెండింగ్ లో ఉన్నాయన్నారు.. సిఎంఓ గ్రీవెన్స్ లు పెండింగ్ ఉండకూడదని, ఎప్పటికపుడు పరిష్కారం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య మాట్లాడుతూ యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా మండలాలలో ట్రైనర్ల రిజిస్ట్రేషన్ల ను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.. అదేవిధంగా జూన్ 21 వ తేదీన నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవానికి సంబంధించి కార్యక్రమాల నిర్వహణకు వేదికలను గుర్తించాలని జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.. కార్యక్రమంలో డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అజయ్ కుమార్, హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా అధికారులు పాల్గొన్నారు..

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

నాలుగేళ్ల 'అగ్నిపథ్' ఎవరి కోసం?

భారత్‌కు ఏడు పొరుగు దేశాలతో భూ, సముద్ర సరిహద్దులున్నాయి. ఇవి వరుసగా 14,868 కిమీ, 7,000 కిమీ (మొత్తం 21,868 కిమీ). ఒక్క బంగ్లాదేశ్‌తోనే 4,026 కిమీ భూ సరిహద్దు ఉంది. వీటిలో చాలా వరకు కంచె గాని, బి.ఎస్.ఎఫ్ పహారా గాని లేదు. ఇక, పాకిస్తాన్‌తో 3,323 కిమీ సరిహద్దు ఉంది. భారత్‌కు పొరుగు దేశాలతో సత్సంబంధాలనేవి గతానికి సంబంధించినవి. సోవియట్ రష్యా పతనం తర్వాత, యుద్ధ పరిస్థితిలో భారత్‌కు ప్రత్యక్షంగా అండగా నిలిచే దేశం ప్రపంచంలో మరేదీ లేదు. పైగా దేశంలో సైన్యం వినియోగం పెరుగుతోంది! అంతే కాదు. త్రివిధ దళాలు ఒకేసారి యుద్ధంలో పాల్గొనడం అసాధ్యం. ఈ పరిస్థితుల్లో, సైన్యాన్ని బలహీనపరిచే ఒక ప్రాజెక్టును ప్రభుత్వం చేపట్టడం చాలా ప్రమాదకరం. ఈ చర్యను ఖండించాలి కూడా. భారత ఆర్మీ 12 లక్షల మంది సైనికులతో ప్రపంచంలోనే రెండవ అతి పెద్ద సైనిక దళం. ప్రతి సంవత్సరం 55,000 మంది సైనిక సిబ్బంది పదవీ విరమణ చేస్తున్నారు. ప్రతి సంవత్సరం సగటున 60,000 మంది సైన్యంలోకి నియమితులవుతున్నారు. దేశంలోనే అతి పెద్ద ఉద్యోగ సంస్థ సైన్యం. భారత సైనికుల శారీరక, మానసిక బలం, వృత్తి నైపుణ్యాలు, క్రమశిక్షణ, సామర్థ్యం, దేశభక్తి, త్యాగాలు ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందుతున్నాయి. దీనికి కారణం అధిక-నాణ్యత, దీర్ఘకాలిక సైనిక శిక్షణా పద్ధతులు. ఆర్మీ లోని ఒక్కో సైనికుడు ఏడు సంవత్సరాల పాటు అత్యంత కఠినమైన శిక్షణ పొందుతాడు. శిక్షణలో విజయం సాధించిన వారిని యుద్ధ భూమిలో సైనికులకు సహాయకులుగా నియమిస్తారు. అక్కడ అవసరమైన అనుభవాన్ని గడించడానికి సైనికులను సహాయకులుగా నియమిస్తారు. అప్పుడు వారు నేరుగా యుద్ధంలో పాల్గొనవచ్చు. సైనికులకు ఇటువంటి సుదీర్ఘ శిక్షణ ఇవ్వడమనేది చాలా సాధారణమైన విషయం. 15 సంవత్సరాలపాటు సైన్యంలో సేవ చేసిన ఒక సైనికుడు ఉద్యోగ విరమణ చేసినప్పుడు 7 సంవత్సరాల శిక్షణతో కూడిన 15 సంవత్సరాల పని అనుభవమున్న సైనికుడిని ఆర్మీ కోల్పోతుంది. కఠోరమైన వ్యాయామం, క్రమశిక్షణ, సమతుల ఆహారం, అనుకూలమైన పని వాతావరణం, ఐక్యతా భావం, దేశం కోసం పని చేయాలనే మక్కువ వంటివన్నీ పౌర సమాజంలోని తోటివారితో పోలిస్తే రిటైర్మెంట్ సమయంలో ఆర్మీ జవాన్ శారీరక, మానసిక ఆరోగ్యంతో చురుకుగా వుంటాడు. 32 నుంచి 36 ఏళ్ల మధ్య సైనిక సిబ్బంది ఉద్యోగ విరమణ చేయాలనే నియమాన్ని దేశ తొలి రక్షణ దళాధిపతి, దివంగత బిపిన్ రావత్ వ్యతిరేకించారు. వీరిలా నైపుణ్యం, క్రమశిక్షణ కలిగిన మానవ వనరులను మరో 15 సంవత్సరాలు ఉపయోగించడం ఆర్మీకి ఎంతో ప్రయోజనకరమని ఆయన విశ్వసించారు. 62 సంవత్సరాల వయస్సులో ఉన్న ఒక సైనిక అధికారి ఆశించిన సామర్థ్యం, నాణ్యత, వేగంతో సేవలను అందించగలిగినప్పుడు 32-36 సంవత్సరాల మధ్య వయస్సుగల జవాన్ ఏ కారణం చేత ఆవిధంగా పనిచేయలేడనే ప్రశ్నను ఆయన లేవనెత్తారు. సైనిక సిబ్బంది ఉద్యోగ విరమణ వయస్సును 58 సంవత్సరాలకు పెంచాలని ఆయన ప్రభుత్వానికి లిఖితపూర్వక ప్రతిపాదనను సమర్పించారు. అయితే, సైనికుల రిటైర్మెంట్ వయస్సు, సైన్యం సగటు వయస్సు ఎంత ఉండాలనే దానిపై సైన్యంలో భిన్నాభిప్రాయాలు ఉన్నాయి.

యుద్ధం ప్రజలకు హాని కలిగిస్తుంది. ఈ ప్రపంచం యుద్ధం నుండి విముక్తి పొందితే మంచిది. ప్రపంచంలో యుద్ధానికి, సైన్యానికి ఖర్చు చేసే భారీ మొత్తాన్ని ప్రజా సంక్షేమం కోసం ఉపయోగించినట్లయితే ప్రపంచ ముఖచిత్రమే మారిపోతుంది. కానీ దాడి, దురాక్రమణ, యుద్ధం నిజమైనప్పుడు, దేశ ప్రయోజనాల కోసం సైన్యానికి డబ్బు కేటాయించేందుకు ఏ దేశమూ ఏమాత్రం వెనుకాడదు. సైన్యం సగటు వయస్సు తగ్గింపును, సైన్యం మీద చేసే ఖర్చు తగ్గింపును కారణంగా చూపించిన మోడీ ప్రభుత్వం 2022 నుండి 'లెఫ్టినెంట్' స్థాయి కంటే దిగువన ఉన్న అన్ని శాశ్వత పోస్టులకూ నియామకాలను నిలిపివేసింది. 'అగ్నిపథ్' ద్వారా మాత్రమే సైనిక నియామకాలు చేపట్టాలని నిర్ణయించింది. వాస్తవం ఏమిటంటే%ఔ%సైన్యానికి, దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్న ఈ అగ్నిపథ్ ప్రాజెక్టును ఉపసంహరించు కోవాలని, సైన్యంలో భారీ ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ, వ్యక్తిగతంగా లేదా సమిష్టిగా ఒక ప్రజా ఉద్యమాన్ని నిర్మించడానికి%ఔ%వామపక్షాలు మినహా ఏ బిజెపి యేతర పార్టీ కూడా చొరవ తీసుకోలేదు. 17 నుండి 21 సంవత్సరాల మధ్య వయస్సుగల యువకులను 'అగ్నివీర్ ప్రాజెక్ట్' కింద 4 సంవత్సరాల పాటు సైన్యంలో నియమించుకుంటారు. ఏటా 46,000 మంది అగ్నివీర్ సిబ్బందిని నియమిస్తారు. వీరిలో 75 శాతం మంది (34,500) 4 సంవత్సరాల తర్వాత 25 సంవత్సరాల వయస్సులో రిటైర్ అవుతారు. మిగిలిన 25 శాతం మంది (11,500) 4 సంవత్సరాల తర్వాత శాశ్వత సైనిక సిబ్బందిగా నియమితులవుతారు. ఇతర శాశ్వత నియామకాలేవీ ఉండవు.

2019 జనవరి 1 నాటికి, సైన్యంలో 1,04,653 ఖాళీలు ఉన్నాయి. 2019 నుండి 2023 వరకు నాలుగు సంవత్సరాలలో శాశ్వత నియామకాలు జరగలేదు. 2025 వరకు శాశ్వత నియామకాలు ఉండవు. సంవత్సరానికి సగటున 55,000 ఉద్యోగ విరమణలతో 2026 జనవరి 1 నాటికి సైన్యంలో (1,04,653 ం 55,000 7) 4,89,653 ఖాళీలు ఉంటాయి. 12 లక్షల మంది సైనికుల స్థానంలో 7 లక్షల మంది సైనికులు ఎంత పని చేయగలరు? అత్యవసర సమయాల్లో సైన్యానికి సహాయం చేయగల సెంట్రల్ సివిల్ డిఫెన్స్ ఫోర్స్‌లో 2022 జనవరి1 నాటికి 2,50,000 ఖాళీలు ఉన్నాయి. సైన్యంలో ఇంత పెద్ద సంఖ్యలో ఖాళీలున్న సమయంలో ఒకవేళ యుద్ధాన్ని ఎదుర్కోవాల్సి వస్తే! పౌర రక్షణ మాటేమిటి? దేశం ఇబ్బందుల్లో పడుతుందని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. 2026 నుండి ఏటా 11,500 మంది అగ్నివీర్‌లను శాశ్వత స్థానాలకు నియమిస్తారు. చాలా పెద్ద సంఖ్యలో సైనికులు ఉద్యోగ విరమణ చేస్తారు. కాబట్టి 2026 నుండి, ఈ 7 లక్షలుగా వున్న సైన్యం సంఖ్య ప్రతి సంవత్సరం తగ్గుతూనే ఉంటుంది. మూడవది-నాలుగు సంవత్సరాల అగ్నివీర్ లను 6 నెలల నామ్ కే వాస్తే శిక్షణ తర్వాత నేరుగా యుద్ధానికి పంపుతారు. ఏడేళ్ల శిక్షణ తర్వాత సైన్యానికి సహాయకులుగా వెళ్లడానికి కేవలం ఆరు మాసాల శిక్షణతో సైనికులకు సహాయకులుగా పంపడానికి ఎంత వ్యత్యాసం వుంటుంది? ఇది ప్రత్యామ్నాయం అవుతుందా? యుద్ధం జరిగే అవకాశం ఉన్న దేశాలు తమ దళాల సంఖ్యను పెంచడంతో పాటు శిక్షణా వ్యవధిని, నాణ్యతను నిరంతరం మెరుగు పరుస్తున్నాయి.

## గుమ్మకొండ గ్రామంలో మంగళవారం నాడు ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

మన గళం డోన్ శ్రీరామ రామ రామేతి రమే రామే మనోరమే సహస్రనామ తత్తుల్యం రామనామ వరాననే శ్రీరామ జయ రామ జయ జయ రామ భక్తజనులకులి లివిజ్ఞప్తి... దర్శించండి తరించండి... యక్షులు ప్రతినిత్యం స్వామి వారిని పూజిస్తూ ప్రత్యక్షంగా తపమాచరిస్తున్న మహోన్నతమైన, ఎంతో మహిమాన్వితమైన క్షేత్రం.. సంతాన వరదుడు, కోరికలు తీర్చుకొంగు బంగారం, సమస్త రోగ ప్రసమానార్థం, ఆయురారోగ్య ఐశ్వర్య అభివృద్ధి దాత, భూతప్పేతాధికముల నుండి విముక్తి కలిగించే అసాధ్యసాధక, అంజనీపుత్ర పవనసుత నామ, రామభక్త శివ స్వరూప, శ్రీశ్రీశ్రీ బంగారుకొండ పాత పాలెం అభయాంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు.. శ్రీ విశ్వ వసు నామ సంవత్సరం , ఉత్తరాయణం, వసంత రుతువు, వైశాఖ మాసం, కృష్ణపక్షం, అమావాస్య సందర్భంగా, స్వామివారికి విశేష పూజా కార్యక్రమాలు.. డోన్ మండలం గుమ్మకొండ గ్రామం కొండలలో వెలసిన వ్యాసరాయ ప్రతిష్టా మూర్తిశ్రీశ్రీశ్రీ బంగారుకొండ పాతపాలెం అభయాంజనేయ స్వామి వారికి 27-05-2025, మంగళవారం , ప్రాతఃకాల పూజలు ఉదయం 5 గంటలకు స్వామివారికి పంచామృతాభిషేకాలు, తమలపాకు తోరణాభిషేకాలు, సింధూర కుంకుమార్చనలు, జరుగును.. తదుపరి మధ్యాహ్నం 12 గంటలకు స్వామివారికి మహా నైవేద్య సమర్పణ , మహా మంగళహారతి సమర్పణ కార్యక్రమాలు జరుగును. తదుపరి అన్నసంతర్పణ కార్యక్రమం కలదు.. కావున భక్తులందరూ స్వామి వారిని దర్శనం చేసుకుని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.



## సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ ద్వారా వినియోగదారులకు మెరుగైన సేవలు

### - ఎ పి ఫుడ్ కార్పొరేషన్ జీఎంను మర్యాదపూర్వకంగా కలిసిన నరహరి విశ్వనాథ్ రెడ్డి



మనగళం, నంద్యాల :కేంద్ర ప్రభుత్వం ద్వారా నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సహకారం తో సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ నుంచి వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తామని సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి అన్నారు. సోమవారం విజయవాడలోని కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ కార్యాలయంలో ఎ పి ఫుడ్ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ విజయకుమార్ యాదవ్ ను సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నరహరి విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ కు అన్ని సహాయ సహకారాలు అందించేందుకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ద్వారా కృషి చేస్తానని, రాష్ట్రం నుంచి సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ గా తనకు అవకాశం కల్పించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి , మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి లకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని నరహరి విశ్వనాథ్ రెడ్డి అన్నారు.

## టిడిపి మహానాడు కార్యక్రమానికి తరలిరండి...వెంకట రమణ నాయక్.

మన గళం అవుకు : ఈనెల 27, 28, 29 తేదీలలో కడపలో నిర్వహించే తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ తరలివచ్చి విజయవంతం చేయవలసిందిగా తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటరమణ నాయక్ అలాగే గిరిజన కో-ఆపరేటివ్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అరుణ్ నాయక్ సోమవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదేళ్లలో టీడీపీ నాయకులు, కార్యకర్తల త్యాగాల వల్లే నేడు పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చింది. నాడు 2019 లో వైసీపీ అరాచకంతో పాలన ప్రారంభిస్తే, నేడు మనం అభివృద్ధి %-% సంక్షేమంతో పాలన ప్రారంభించాం. కడపలో ఈ నెల 27, 28, 29 వ తేదీలలో భాగముగా 27వ తేదీ బూత్ ఇన్చార్జిల తో సమావేశం. 28 న అధ్యక్షులు వారి ఎన్నిక మరియు మంత్రులు,పలు నాయకులతో తీర్మానాల సారాంశం. 29 న టిడిపి కార్యకర్తలు,అభిమానులతో భారీ బహిరంగ సభ జరగబడును. ఈ మహానాడు కార్యక్రమానికి బనగానపల్లె నియోజకవర్గం నుంచి రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రివర్యులు బి సి జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ నేతలు, కార్యకర్తలు వేలాదిగా తరలిరావాల్సిందిగా వారు కోరినారు. కార్యకర్తలు , నాయకులు, అభిమానులు కడప మహానాడు కు భారీగా తరలి రావాలని పిలుపునిచ్చారు.



## జిల్లాను టి బి రహిత జిల్లా గా తీర్చిదిద్దాలి

### - జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా.




మన గళం,కర్నూలు కలెక్టరేట్ : జిల్లాలో "టిబి ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి,జిల్లాను టి బి రహిత జిల్లా గా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో "టి.బి. ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో టిబి ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమం జూన్ 2వ తారీఖున ప్రారంభమవుతుందన్నారు. టిబి ముక్త్ భారత్ అభియాన్ ఇంటెన్సిఫైడ్ టీబీ స్క్రీనింగ్ లో భాగంగా జిల్లా లోని హై రిస్క్ ప్రజలను గుర్తించి వీరందరికి వ్యాధి లక్షణాలు ఉంటే నాట్ టెస్ట్ చేయడం లేకుంటే ఎక్స్రే టెస్ట్ చేయడం జరుగుతుందని, క్షయ వ్యాధి బయటపడినచో చికిత్సను ప్రారంబింపచేయడం జరుగుతుందని తెలిపారు.. హై రిస్క్ పాపులేషన్ను 7 బాగాలుగా విభజించడం జరిగిందన, 60 సంవత్సరాలకు పైన ఉన్న వ్యక్తులు, మధుమేహం, హైపర్ టెన్షన్, క్యాన్సర్, గతంలో ఐదు సంవత్సరాలకు ముందు టీబీ చికిత్సను తీసుకున్నవారు, పొగ త్రాగు వారు, మద్యం సేవించువారు, గనులలో పని చేయువారు, పరిశ్రమలలో పనిచేయువారు, కారాగారాలలో ఉన్నవారు, నిరాశ్రయులు, అనాధ శరణాలయాలలో ఉండువారు, ఇలాంటి చోట ఉన్న వారందరికి ఈ కార్యక్రమంలో భాగంగా టిబి వ్యాధికి సంబంధించిన పది లక్షణాలను పరీక్షించడం జరుగుతుందన్నారు. నిక్షయ్ మిత్ర, జన్ భగీరథిలలో టీబీ వ్యాధిగ్రస్తులకు పోషకాహారాన్ని అందించుటకు దాతలు - అందరు జిల్లా మరియు మండల అధికారులను, పారిశ్రామికవేత్తలను, ఎన్జీవోలను, కార్పొరేట్ సంఘాలను, ఎన్నికైన నాయకులు మరియు సమాజంలోని ఇతర వ్యక్తిగత దాతలు నిక్షయ్ మిత్రాలుగా నమోదు చేసుకొని స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నిక్షయ్ మిత్ర ప్రతి టిబి వ్యాధిగ్రస్తునికి పోషకాహారాన్ని అందే విధంగా బాధ్యత తీసుకొని టీబీ వ్యాధి అంతం కొరకు వారి సహాయం అందించాలని కలెక్టర్ అన్నారు. స్థానిక నాయకులు, స్వయం సహాయక బృందాలు, ఆరోగ్య కమిటీలు మరియు పట్టణ/గ్రామీణ సంస్థలలో %ఙ% అవగాహన సెషన్లను నిర్వహించడం ద్వారా సమాజంలో అవగాహన కల్పించాలని. పారిశ్రామికవేత్తలను, ఎన్జీవోలను, కార్పొరేట్ సంఘాలను, ఎన్నికైన నాయకులు మరియు సమాజంలోని ఇతర వ్యక్తిగత దాతలు నిక్షయ్ మిత్రాలుగా నమోదు చేసుకొని టి.బి. రోగులు మరియు వారి కుటుంబాలను దత్తత తీసుకోవడానికి మరియు అదనపు పోషక మరియు నైతిక మద్దతును టిబి వ్యాధిగ్రస్తులకు అందించవలసిందిగా కలెక్టర్ తెలియజేశారు. ఇంటెన్సిఫైడ్ టి.బి.ప్రచారానికి, పంచాయతీ రాజ్, పి.డి.డీఆర్డీఏ,పి.డి.మెప్మా వంటి అన్ని ఇతర విభాగ అధికారులు ఈ జాతీయ ప్రాధాన్యత చొరవలో చురుకుగా పాల్గొని మరియు సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా లెప్రసి, ఎయిడ్స్ మరియు టీబీ అధికారి డాక్టర్ ఎల్ భాస్కర్, జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ శాంతి కళ, జిల్లా మలేరియా అధికారి శ్రీ నూకరాజు, డిఎన్ఎంఓ డాక్టర్ జి. మల్లికార్జున రెడ్డి, జిల్లా టిబి సహాయక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# యోగాంధ్ర కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి పెట్టండి

**– నమోదు ప్రక్రియను వేగవంతం చేయండి**
**– సచివాలయాల సిబ్బంది ద్వారా యోగ పట్ల ఉత్సాహం, అవగాహన కల్పించండి**
**– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



మన గళం,నంద్యాల కలెక్టరేట్ : యోగాసనాల ద్వారా మంచి ఆరోగ్యం చేకూరుతుందని... యోగాంధ్ర కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వం నిర్దేశించిన అంశాలపై పటిష్ట ప్రణాళిక రూపొందించుకొని ఆ మేరకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం యోగాంధ్రపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించడంతోపాటు ప్రభుత్వం నిర్దేశించిన అంశాలపై పక్కా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటింటికి వెళ్లి యోగ యోగ పై అవగాహన కల్పించడంతోపాటు ప్రతి ఒక్కరిని యోగాంధ్ర యాప్ లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టాలన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది వారి కుటుంబ సభ్యులందరూ నమోదు కావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఉపాధి శ్రామికులు, కార్మికులు, విద్యార్థులు ఉపాధ్యాయులందరూ యోగాంధ్రా కార్యక్రమంలో భాగస్వాములయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా స్థాయిలో ఇప్పటి వరకు మాస్టర్ ట్రైనర్లు 130 మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. వీరి ద్వారా ప్రతి మండలంలో 200 మందికి శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. శిక్షణ పొందే వ్యక్తులందరూ యోగాంధ్ర యాప్ లో రిజిస్ట్రేషన్ నమోదు కావాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఉన్న ఐదు పర్యాటక ప్రదేశాల్లో కూడా యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందని... ఈ నెల 31వ తేదీన శ్రీశైలం ఆలయ ప్రాంగణంలో 1000 మందిచే యోగ ఆసనాలు చేయించేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే జూన్ 7వ తేదీన మహానందిలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించేందుకు అధికారుల సిద్ధం అవ్వాలని కలెక్టర్ తెలిపారు. నంద్యాల పట్టణంలో జూన్ 16వ తేదీన ప్రభుత్వ ఉద్యోగులు, సచివాలయ సిబ్బందితో యోగ కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. యోగాంధ్ర కార్యక్రమంలో చిన్నారులు, యువతను కూడా భాగస్వామ్యం చేసేందుకు యోగాకు సంబంధించి పలు పోటీ కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని డిఆర్డిఏ పిడి, డిప్యూటీ సిఈఓలను ఆదేశించారు. యోగ ట్రైనర్స్ ద్వారా శిక్షణను ఇప్పించేందుకు ఆయుష్మాన్ శాఖ అధికారి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు

# నిరుద్యోగ యువత జాబ్ మేళా ద్వారా ఉపాధి పొందండి




మన గళం,నంద్యాల కలెక్టరేట్ : ఉపాధి అవకాశాల కోసం యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం జాబ్ మేళా పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, డిఆర్ఓ రాము నాయక్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి వి. శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఉపాధి అవకాశాలు కోసం యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 3 జాబ్ మేళాలు నిర్వహించడం జరిగిందని తద్వారా ఎంతో మంది యువత ఉపాధి పొందడం జరిగిందన్నారు. ఇంకా భవిష్యత్తులో మరిన్ని ఉపాధి అవకాశాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో యువతకు కల్పించడం జరుగుతుందన్నారు. జూన్ నెల 5వ తేదీన బనగానపల్లి నియోజకవర్గంలో కెజిఆర్ డిగ్రీ కళాశాల ఆవరణంలో మెగా జాబ్ మేళ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ జాబ్ మేళాకు 15 ప్రైవేటు కంపెనీల యూనిచార్మ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఎన్ఎస్ ఇన్స్ట్రుమెంట్స్, డైకిన్, క్వేస్ కార్ప్ , అన్నపూర్ణ ఫైనాన్స్ లిమిటెడ్, మెడ్ ప్లస్, ఆర్బిఎస్ ట్రాన్స్మిషన్, జొమాటో, దొడ్ల డైరీ, అమితి మార్కెటింగ్, ఆల్ డిక్సన్ టెక్నాలజీ, హెటిరో, యాక్సిస్ బ్యాంక్, షిరిడి సాయి ఎలక్ట్రికల్స్, అమెజాన్ కు చెందిన ప్రతినిధులు పాల్గొంటారన్నారు. ఈ జాబ్ మేళాలో పదవ తరగతి, ఐటిఐ, డిప్లొమా, ఇంటర్, డిగ్రీ, బి.టెక్ (మెకానికల్), బి/డి/ఎం ఫార్మసీ పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులన్నారు. కావున జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇతర వివరములకు సంబంధించి 8688651650, 9705998056 నెంబర్లకు సంప్రదించాలన్నారు.

# ప్రజా సమస్యలకు నాణ్యమైన పరిష్కారం చూపండి

**– సర్వే ప్రక్రియను పూర్తి చేయండి**
**– పిజిఆర్ఎస్ కు 246 దరఖాస్తులు**
**– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**




మన గళం,నంద్యాల కలెక్టరేట్ : ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను నాణ్యతతో వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యతతో వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్వీకరించిన ప్రతి సమస్యకు ఖచ్చితమైన పరిష్కార మార్గాలు చూపాలని కలెక్టర్ ఆదేశించారు. రీఓపెన్ అయిన 48 దరఖాస్తులను పరిశీలించి జాగ్రత్తగా నాణ్యతతో తక్షణమే పరిష్కరించాలన్నారు. అలాగే పెండింగ్లో ఉన్న 1374 ఫిర్యాదులకు సంబంధించిన ఆడిట్ ను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పిజిఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంపై అర్జీదారుల అభిప్రాయ సేకరణకు సంబంధించి ఇంకా 42.83 శాతం పెండింగ్లో ఉన్న డేటాను త్వరితగతిన సేకరించేలా చర్యలు తీసుకోవాలని డిఎల్డిఓలను కలెక్టర్ ఆదేశించారు. గ్రామ, వార్డు సచివాలయ సర్వేలలో భాగంగా మన మిత్ర క్యాంపెయిన్ కు సంబంధించి ఇంకా 12,724 పెండింగ్ ఉందని, సిటిజెన్ ఈకేవైసి 2,23,024 మందికి పెండింగ్ లో ఉన్నాయన్నారు. చిల్డ్రన్ వితౌట్ ఆధార్ 6,554, హౌసింగ్ ఇమేజ్ జియో కోఆర్డినేట్ కు సంబంధించి 622 పెండింగులో ఉన్నాయని వాటిని తక్షణమే పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలు : పాణ్యం మండలానికి చెందిన మేకల అడవి రాముడు చెంచు కాలనీలోని చెంచులకు ప్రభుత్వం సామాజిక అటవీ హక్కుల క్రింద ఒక్కొకరికి 3.50 ఎకరాల చొప్పున 14 ఎకరాలు ఇవ్వడం జరిగిందని, వర్షాల వల్ల గ్రామంలో ఉండే కాలువ తెగిపోయి పంట పొలాల్లోకి వర్షపు నీరు వస్తున్నాయని కాలువను మరమ్మత్తు చేయించాలని జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు. బండి ఆత్మకూరు మండలం ఈర్నిపాడు గ్రామానికి చెందిన సిద్దం రెడ్డి శివారెడ్డి తనకు 165 సర్వే నెంబరులో తనకున్న భూమిని ఆన్లైన్ లో నమోదు చేయించగలరని కలెక్టర్ కు అర్జీ సమర్పించుకున్నారు. జూపాడుబంగ్లా మండలం, పారుమంచాల గ్రామానికి చెందిన గ్రామస్థులు వారి కాలనీలలో 25 మంది నివాసం ఉంటున్నామని, మా కాలనీలో వీధి దీపాలు లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నామని, మా వీధిలో వీధిదీపాలు ఏర్పాటు చేయించగలరని కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో 246 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండండి

**– జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా**

మన గళం,కర్నూలు కలెక్టరేట్ : వాతావరణ శాఖ సూచనల ప్రకారం నైరుతి రుతుపవనాలు ప్రవేశించిన సందర్భంగా రాగల నాలుగు రోజుల్లో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కర్నూలు జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా సోమవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. ముఖ్యంగా వ్యవసాయ, ఉద్యానవన, నీటిపారుదల శాఖల అధికారులు రైతులకు ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తెలియజేస్తూ నష్టం కలగకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.. హోర్డింగ్స్, చెట్ల క్రింద, శిథిలావస్థలో ఉన్న గోడలు, భవనాల వద్ద నిలిచి ఉండరాదని కలెక్టర్ ప్రజలకు సూచించారు.. అలాగే నీటి ఉధృతి ఎక్కువగా ఉన్న చోట వాగులు, ఏరులు దాటరాదని కలెక్టర్ సూచించారు.

# 90 శాతం సబ్సిడీపై రైతులకు అన్ని రకాల విత్తనాలు వెంటనే ఇవ్వాలి




**– ఏపీ రైతు సంఘం నేతల డిమాండ్**

మన గళం,కర్నూలు కలెక్టరేట్ : ఈ సంవత్సరం ముందస్తుగా వర్షాలు వస్తున్నాయి జిల్లాలో రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి రైతులంతా పొలాలు సాగు చేసుకుంటున్నారు ప్రభుత్వం ఇంతవరకు ఒక్క విత్తనం కూడా ఇవ్వలేదు రాష్ట్రవ్యాప్తంగా రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని కావున తక్షణమే 90% శాతంపై విత్తనాలు సబ్సిడీలో ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ రోజు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు ఈ ధర్నా కార్యక్రమానికి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు ఈ ధర్నాను ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె జగన్నాథం మాట్లాడుతూ ఈ సంవత్సరం రైతులకు సబ్సిడీ విత్తనాలు ఇచ్చే విషయంలో ప్రభుత్వం చేతులే ఎత్తివేసింది ఇంతవరకు విత్తనల సేకరణకు కూడా చర్యలు జరగలేదు గ్రేడింగ్ కూడా జరగలేదు రైతులు విత్తనాల కొరకు ఎదురుచూస్తున్నారు దుక్కులు దున్నేరు కానీ ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన గాని చలనం కానీ లేదు వ్యవసాయ అధికారులు అడిగితే గత సంవత్సరం విత్తనాల కంపెనీకి ఇవ్వాల్సిన 500 కోట్ల రూపాయలు బకాయి డబ్బులు చెల్లించలేదని అందువలన విత్తనాలు సరఫరా చేసే కంపెనీలు ఏజెంట్లు సరఫరా చేయడం లేదని అంటున్నారు దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపోయి బయట మార్కెట్లో ఎక్కువ ధరకు డబ్బులు పెట్టి విత్తనాలు కొనుగోలు చేస్తున్నారు ఈ సంవత్సరం జిల్లాలో వేరుశనగ కంది విస్తారంగా సాగు పరిస్థితులు ఉన్నాయి కానీ ప్రభుత్వం ఇంతవరకు విత్తనాలు కొనుగోలు చేయలేదంటే ప్రభుత్వ పరిస్థితి ఎలా ఉందో అర్థం అవుతున్నది రైతులకు అన్ని రకాల ఆదుకుంటామని రైతుల న్యాయం చేస్తామని తమ రైతు ప్రభుత్వమని రైతుల పక్షాన నిలబడతామని చెప్పినటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు రైతుల నోట్లో మట్టి కొడుతున్నారు అంతేగాక అన్నదాత సుఖీభవ పేరుతో ప్రతి రైతు అకౌంట్లో ?20,000 జమ చేస్తామని చెప్పి ఇంతవరకు రైతులకు పెట్టుబడి సహాయం ఇవ్వలేదు పొగా కొనుగోలు ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేస్తామని చెప్పినటువంటి వారు పొగకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదు పొగాకు పంట పండించిన రైతులు పొగాకు అమ్ముకోలేక అప్పులపాలై దిగాలుగా కూర్చున్నారు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు గారు పొగాకు కంపెనీలతో మాట్లాడి తక్షణమే కొనుగోలు చేయాలని ఆదేశించిన మంత్రిగారి మాట ఎవరు లెక్కబెట్టలేదు కావున తక్షణమే పొగాకు కొనుగోలు చేసి పొగాకు రైతులు ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాము కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి సబ్సిడీ విత్తనాలు ఇవ్వాలని క్రాప్ లోన్స్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం క్రాప్ లోన్స్ పెంచి తక్షణమే క్రాప్ లోన్ ఇచ్చే ప్రక్రియను త్వరితన చేపట్టాలి అంతేకాక బయట మార్కెట్లోకి గ్రామాల్లోనూ రోజు విత్తనాలు నాణ్యతలేని విత్తనాలు రాసిన విత్తనాలు వస్తున్నాయి వీటిని అరికట్టడంలో వ్యవసాయ అధికారులు పోలీసులు రెవెన్యూ వార్లు ఏ మాత్రం చర్యలు తీసుకోవడం లేదు ఇలాంటి విత్తనాలు కొని రైతు చివరగా గతంలో నష్టపోయారు కావున ఈ నాణ్యతలను విత్తనాల వ్యాపారాన్ని తక్షణమే అరికట్టాలి పక్కనే ఉన్న కర్ణాటక తెలంగాణ రాష్ట్రాల నుండి మరియు ఇతర కేంద్రాల నుండి ఈ నాణ్యత లేని కాలం చెల్లిని విత్తనాలు జిల్లాకు వస్తున్నాయి కావున అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఇంతవరకు రైతులకు విత్తనాలు ఇవ్వకుండా జాప్యం చేయడం వల్ల వ్యవసాయం కుటుపడుతున్నది అంతేగాక రైతుల పదేపదే సచివాలయాల్లోనూ రైతు భరోసా కేంద్రంలోనూ ఇతర చోట్ల విత్తనాల కోసం పోయి తిరిగి వస్తున్నారు ప్రభుత్వ అధికారులు కూడా ఏమాత్రం గట్టిగా హామీ ఇవ్వడం లేదు తక్షణమే సబ్సిడీ విత్తనాలు 90 శాతంపై అన్ని రకాల విత్తనాలు రైతుల సరఫరా చేయాలని వారు డిమాండ్ చేశారు . ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు సోమన్న సిపిఐ నగర్ నాయకులు రైతు సంఘం నాయకులు బాబయ్య రబియా సురేష్, రామాంజనేయ గౌడ్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# విశాఖ ఉక్కు పరిశ్రమలు అక్ర మంగా తొలగించిన కాంట్రాక్ట్ కా ర్మికుల ను విధుల్లోకి తీసుకోవా

**– కార్మిక,రైతు,ప్రజాసంఘాల నేతల డిమాండ్**

మన గళం,కర్నూలు కలెక్టరేట్ : విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఆపాలని, తొలగించిన 4,500 మంది కాంట్రాక్ట్ కార్మికులను విధు లు తీసుకోవాలని, విశాఖ ఉక్కు సొంత ఘనులు కేటాయించాలని ప్రధాన డిమాండ్లతో ఈ నెల 20 తేదీ నుండి చేస్తున్న కార్మికుల స మ్మెకు మద్దతుగా కర్నూల్ కలె క్టర్ కార్యాలయం ముందు కార్మి క,రై తు,ప్రజా సంఘాల నిరసన తెలి యజేయడం జరిగింది.ఈ సంద ర్భంగా ఏఐటియుసి నగర కార్య దర్శి జి. చంద్రశేఖర్, సిఐటియు నగర కా ర్యదర్శి సాయిబాబా అ ధ్యక్షతన జరిగింది.ఈ సభనుద్దె శించి ఏఐ టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మునెప్ప సిఐటి యు జిల్లా అధ్యక్షులు పి.ఎస్.రా ధాకృష్ణ మాట్లాడుతూ 32 మం ది బలిదానాలతో విశాఖ ఉక్కు ఆం ధ్రుల హక్కు అనే ఉద్యమంతో ఏర్పాటు అయినటువంటి విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేయరా దని ప్రభుత్వ రంగంలోనే కొనసా గించాలని వారు ఈ సంద ర్భంగా ప్రభుత్వాన్ని డిమాం డ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ విశాఖ ఉ క్కును ప్రైవేటుపరం చేయడానికి అనేక కుట్రలు పన్ను తున్నారని 11,000 కోట్ల రూపా యలు నిధులు మం జూరు చేసి వాటిని విశాఖ ఉక్కు పరిశ్ర మ అభివృద్ధి కొరకు కార్మి కులకు చెల్లించాల్సిన టు వంటి పెండింగ్ జీతాల కొరకు వినియో గించ రా దని అంశాలు విధించడం ఎంతో దుర్మార్గమైన చర్య అని వారు అ భిప్రాయ పడ్డారు. రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయు డు విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నాకుతామని ఎన్నికల ముందు వాగ్దానం చేసి ఎన్నికల తర్వాత దానిని పట్టించుకోవడంలేదని పైగా కొత్త స్టీల్ ఫ్యాక్టరీ కి సొంత గనుల కోసం కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం ఎంతవరకు సమంజసం అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే విశాఖకు సొంత గనుల ను కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐయుటియుసి జిల్లా కార్యదర్శి ఎం నాగన్న ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు భాస్కర్ మాట్లాడు తూ విశాఖ ఉక్కు కాంట్రాక్ట్ కార్మి కులకు చెల్లించా ల్సిన పెండింగ్ 8 నెలల జీతాలు చెల్లించాలని తొల గించిన కార్మి కులను వెంటనే విధు ల్లోకి తీ సుకోవాలని లేనిపక్షంలో ఉద్య మాలను ఉధృతం చేస్తామ ని వా రు ప్రభుత్వాన్ని హెచ్చరిం చారు.ఈ కా ర్యక్రమంలో రజక వృత్తి దారుల సంఘం జిల్లా కార్య దర్శి గురు శేఖర్,నాయకులు శేషా ద్రి, శ్రీని వాసులు రైతు సంఘం నా యకులు శ్రీనివాసులు మహిళా సంఘం నాయకు రాళ్ళు అరుణ, సుజాత, సి.ఐ.టి. యు. నాయ కులు విజయ్,సుధాకరప్ప,మహా మ్మద్ ఏఐ టియుసి నాయకులు మల్లన్న జయరామిరెడ్డి కుమార్ అబ్బాస్, ఐ.ఎఫ్. టి.యు. నాయ కులు సు రేష్ నాయక్ కెవిపిఎస్ నాయకు లు భాస్కర్,ఏసు తదితరులు పా ల్గొన్నా రు.

# నిర్దేశిత గడువులోపు సమస్యలు పరిష్కారించాలి



**– నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు**

**– ప్రజా ఫిర్యాదుల స్వీకరణకు 21 అర్జీలు**

మన గళం,కర్నూలు నగరపాలక సంస్థ : ప్రజా సమస్యలను నిర్దేశిత గడువులోపు పరిష్కరించి, అర్జీదారుల మెప్పు పొందే విధంగా అధికారులు పనిచేయాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు సూచించారు. ప్రతి ఫిర్యాదుకు చట్ట పరిధిలో పరిష్కారం లభించేలా అవసరమైన చర్యలు జాప్యం చేయకుండా తీసుకోవాలని ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 21 అర్జీలు రాగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ఎంఈ సత్యనారాయణ, ఆర్ఓ జునైద్, పారిశుధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ కార్యాచరణపై వైకాపా నేతల సమీక్ష

మన గళం,నంద్యాల టౌన్ : నంద్యాలలోని ఉదయానంద హెూటల్ లో సోమవారం నంద్యాల పార్లమెంట్ పరిశీలకురాలు ,ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి , వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు పాణ్యం మాజీ ఎమ్మెల్యేకాటసాని





రాంభూపాల్ రెడ్డి అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు అనంతరం పార్టీ నిర్మాణక్రమం, భవిష్యత్తు కార్యాచరణ,పలు సమస్యలపై చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మాజీ ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి ,, శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి, బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే శ్రీ కాటసాని రామిరెడ్డి,,ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రనాథ్ రెడ్డి, నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి,నందికొట్కూరు ఇన్చార్జి దార సుదీర్ ,మాజీ ఎమ్మెల్సీ ఇషాక్ భాషా , ,జిల్లా పరిషత్ చైర్మన్ ఏర్రబోతుల పాపిరెడ్డి , తదితరులు పాల్గొన్నారు...

# వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండండి

**– ఐగాట్ కోర్సులను పూర్తి చేయండి**

**– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

మన గళం,నంద్యాల కలెక్టరేట్ : ముందస్తు నైరుతి రుతుపవనాల ప్రభావంతో అధిక వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం అధిక వర్షాలు, ఐగాట్ కోర్సు పూర్తి పై అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో ఈదురు గాలులు, ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని ఇందుకు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యుత్ తీగలు జారిపోవడం, మట్టి మిద్దెలు కూలిపోవడం వల్ల ప్రాణా నష్టం సంభవించే అవకాశం ఉందని సంబంధిత అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టి ప్రజలను అప్రమత్తం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వర్షాల వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులను కలెక్టర్ సూచించారు. గ్రామాల్లో చెత్తాచెదారం ఎక్కడికక్కడ పేరుకుపోయి అపరిశుభ్రంగా ఉన్నాయని పరిశుభ్రం చేసేందుకు ఈఓఆర్డిలు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈలు, పారిశుద్ధ్య సిబ్బందితో మంగళవారం సమావేశం నిర్వహిస్తామని సిబ్బంది అందరూ హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఈఓ, డిపిఓ, డిఎల్డిఓలను కలెక్టర్ ఆదేశించారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఐగాట్ కర్మయోగి యాప్ లో అందిస్తున్న వివిధ కోర్సుల ద్వారా ప్రభుత్వ ఉద్యోగుల సామర్థ్య నిర్మాణ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ మిషన్ కర్మయోగి ద్వారా ప్రభుత్వ సిబ్బంది సామర్థ్యాలను పెంపొందించడం, నైపుణ్యాలను మెరుగుపరచడం లక్ష్యంగా రూపొందించడం జరిగిందన్నారు. ఈ యాప్ లో చాలా రకాల కోర్సులను అందించడం జరుగుతోందని అందులో 3 తప్పనిసరి కోర్సులను ప్రభుత్వ ఉద్యోగులు ఉత్తీర్ణత సాధించాలని తద్వారా సర్టిఫికెట్లు కూడా ఇవ్వడం

# క్రీడాభివృద్ధికి తోడ్పాటు అందిస్తాం

మన గళం,కర్నూలు సిటి : ఉమ్మడి కర్నూలు జిల్లా టైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో కిడ్స్ వరల్డ్ లోని కొనిజేటి రోశయ్య కమ్యూనిటీ భవనంలో ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి తైక్వాండో పోటీలను రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణకు మారుపేరు టైక్వాండో క్రీడ అని, ప్రత్యర్థుల నుండి కాపాడుకునేందుకు ఈ విద్య దోహదపడుతుందన్నారు. దేశాన్ని కాపాడే శక్తి భావి భారత పౌరులైన నేటి బాలల్లో ఉందని, అటువంటివారు ఇలాంటి విద్యను నేర్చుకొని భారత ఖ్యాతిని విస్తరింప చేయాలని తెలియజేశారు. విద్యతో పాటు క్రీడల్లో రాణించే వారికి మంచి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలియజేశారు. క్రీడల నిర్వహణకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. విద్యార్థులు టైక్వాండో లాంటి మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ పొందడం వల్ల ఏకాగ్రత పెరుగుతుందని, అలాగే ప్రత్యర్థుల నుంచి తమను తాము రక్షించుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. విద్యార్థులు క్రీడల్లో పాల్గొని దేశాన్ని రక్షించే సైనికులుగా ఎదగాలని ఆయన కోరారు. విద్యార్థులు రొటీన్ కోర్సులను కాకుండా ఉద్యోగ ఉపాధి అవకాశాలు త్వరగా లభించే కోర్సులకు ప్రాధాన్యత ఇచ్చి చదువుకోవాలని సూచించారు .ముఖ్యంగా టెక్నికల్ కోర్సులు చదవడం వల్ల ఉద్యోగ అవకాశాలు త్వరగా వస్తాయని చెప్పారు. ప్రస్తుతం కృత్రిమ



**– రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేష్**

మేధస్సు అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో విద్యార్థులు అందుకు తగిన విధంగా ముందుకు సాగాలని సూచించారు. అనంతరం ప్రముఖ న్యాయవాది ఎం. శ్రీధర్, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి జి.శ్రీనివాసులు, కర్నూలు టైక్వాండో ఇంచార్జ్ సతీష్ బాబు తదితరులు మాట్లాడుతూ కర్నూల్ నగరంలో క్రీడల అభివృద్ధికి రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ఆయన తనయుడు రాష్ట్ర మంత్రి టీజీ భరత్ అందిస్తున్న సహకారం మరువలేని దని చెప్పారు. వారి సహకారం నిరంతరం ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నంద్యాల ఇంచార్జ్ మాజిత్, టైక్వాండో మాస్టర్స్ వీరేష్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఏర్పాట్ల పరిశీలన





మనగళం శ్రీశైలం : యోగాంధ్ర కార్యక్రమములో భాగంగా ఈ నెల 31వ తేదీన ప్రధానాలయ ఎదురుగా గల గంగాధర మండపం వద్ద ప్రత్యేక యోగ కార్యక్రమం నిర్వహించబడుతుంది. అదేవిధంగా జూన్ 21వ తేదీన కూడా అంతర్జాతీయ యోగాదినోత్సవం నిర్వహించబడుతుంది. గంగాధర మండపం వద్ద ఉదయం గం. 7.00లకు ఈ రెండు కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. యోగాంధ్ర కార్యక్రమాలలో భాగంగా జిల్లాలో నాలుగు పర్యాటక ప్రాంతాలలో ప్రత్యేక యోగ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోంది. ఇందులో భాగంగానే ఈ నెల 31వ తేదీన శ్రీశైలంలో ఈ యోగా కార్యక్రమం నిర్వహించబడుతున్నది. ఈ రెండు కార్యక్రమాలకు సంబంధించి 24వ తేదీ నుంచి దేవస్థానం యోగా శిక్షణా కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తోంది. కాగా ఈ రోజు ( 26.05.2025) కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు సంబంధిత అధికారులతో కలిసి గంగాధర మండప ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ నెల 31 మరియు జూన్ 21వ తేదీన తలపెట్టిన యోగా కార్యక్రమ నిర్వహణకు సంబంధించి సంబంధిత విభాగాలకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారివారు మాట్లాడుతూ దైనందిత జీవితంలో ఆరోగ్య పరిరక్షణకు సంబంధించి యోగా ప్రాముఖ్యతపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు ఆయా కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం సూచించిందన్నారు. తదనుగుణంగా ప్రభుత్వం నిర్దేశించిన యోగా కార్యక్రమాలను దేవస్థానంలో చేపట్టడం జరుగుతోందన్నారు. ఇంకా వారు మాట్లాడుతూ యోగా నిర్వహణ కార్యక్రమం కొరకు గంగాధరమండపం వద్ద విశాలమైన వేదికను ఏర్పాటు చేయాలని ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు మురళీబాలకృష్ణను ఆదేశించారు. వేదికకు తగినట్లుగా సౌండ్ సిస్టమ్ ఉండాలన్నారు. వేదిక ముందుభాగమున తగినంత మేరకు గ్రీన్ మ్యాట్లు ఏర్పాటు చేయాలన్నారు. నిపుణులు వేయించే ఆయా యోగాసనాలు స్పష్టంగా కనిపిచేందుకు వీలుగా ఎల్.ఈ.డి. స్క్రీన్లను ఏర్పాటు చేయాలన్నారు. యోగా కార్యక్రమ సమయములో తగినంత మంచినీరు, బిస్కెట్లను వేదిక వద్దనే అందుబాటులో ఉంచుకోవాలని అన్నప్రసాదవితరణ విభాగాన్ని ఆదేశించారు. ప్రజలలో అవగాహన కల్పించేందుకు వీలుగా యోగా నిర్వహించే ప్రదేశంలో తగిన విధంగా బోర్డులను ఏర్పాటు చేయాలని కూడా ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. అదేవిధంగా యోగా ప్రచారంలో భాగంగా ఎయిర్ బెలూన్ కూడా ఏర్పాటు చేయాలన్నారు. యోగా నిర్వహణకు గాను పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సహాయ కార్యనిర్వహణాధికారి బి. మల్లికార్జునరెడ్డిని ఆదేశించారు. యోగా నిర్వహణ సమయంలో అవసరం మేరకు భద్రతా సిబ్బందికి ప్రత్యేక విదులు కేటాయించాలని భద్రతా విభాగపు పర్యవేక్షకులు ఎం.మల్లికార్జునను ఆదేశించారు. ఈ పరిశీలనలో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు పి. మురళీబాలకృష్ణ, సహాయ కార్యనిర్వహణాధికారి బి. మల్లికార్జునరెడ్డి, ఇంఛార్జి డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు పి. చంద్రశేఖరశాస్త్రి, పి.వి. సుబ్బారెడ్డి, భద్రతా విభాగం పర్యవేక్షకులు ఎం. మల్లికార్జున, ఉద్యానవనాధికారి లోకేష్ సంబంధిత సహాయ ఇంజనీర్లు పాల్గొన్నారు.

# పల్లకీ ఉత్సవం

మనగళం శ్రీశైలం : లోకకల్యాణంకోసం దేవస్థానం ఈ రోజు (25.05.2025) రాత్రి శ్రీ స్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహిస్తోంది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూలా నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా (సర్కారి సేవగా) జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవాసంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది.. అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడుతాయి. ఆ తరువాత పల్లకీ ఉత్సవం జరిపించబడుతుంది.



# యోగశిక్షణా కార్యక్రమం







మనగళం శ్రీశైలం : యోగాంధ్ర కార్యక్రమములో భాగంగా దేవస్థానంలో యోగశిక్షణ మే 31వ తేదీన ప్రధానాలయ ముందుభాగంలో గల గంగాధరమండపం వద్ద యోగా కార్యక్రమం. జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగాదినోత్సవం నిర్వహణ రాష్ట్రప్రభుత్వం యోగ కార్యక్రమానికి అధిక ప్రాధాన్యతనిచ్చిందని, ఈ మేరకు యోగాంధ్ర కార్యక్రమములో భాగంగా ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. ఈ నెల 22 వతేదీన జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారిగారు యోగ నిర్వహణపై వీడియో కాన్ఫరెన్సు ద్వారా జరిపిన సమీక్షా సమావేశంలో ఆదేశించినట్లుగా ఆయా కార్యక్రమ నిర్వహణకు అన్ని విభాగాలు కూడా పరస్పర సమన్వయంతో ఆయా ఏర్పాట్లను చేయాలని ఆదేశించారు.కాగా నంద్యాల జిల్లాలలో నాలుగు పర్యాటక ప్రాంతాలలో ప్రత్యేకంగా యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఈ కార్యక్రమములో భాగంగా ఈ నెల 31వ తేదీన గంగాధరమండపంవద్ద ప్రత్యేక యోగ కార్యక్రమం నిర్వహించబడుతోంది. అదేవిధంగా జూన్ 21వ తేదీన కూడా గంగాధరమండపం వద్దనే అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించడుతోంది. ఈ రెండు కార్యక్రమాలకు సంబంధించి సిబ్బందికి మరియు స్థానికులకు దేవస్థానం యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నది. ఈ నెల 24వ తేదీన ప్రారంభమైన యోగ శిక్షణ కార్యక్రమాలు జూన్ 20వ తేదీ వరకు కూడా కొనసాగుతాయి. ప్రతీరోజు ఉదయం గం. 7.00ల నుంచి గం. 8.00ల వరకు ఈ శిక్షణా కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. యోగా నిపుణులు ఈ శిక్షణా కార్యక్రమంలో యోగా సంబంధి అంశాలను వివరిస్తున్నారు. కాగా ఈ రోజు (26.05.2025) జరిగిన శిక్షణా కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు ప్రసంగిస్తూ మన భారతదేశంలో ఎన్నో వేల సంవత్సరాల నుంచి అభివృద్ధి చెందిన పలు శాస్త్రాలలో యోగ శాస్త్రం ఒకటి అని అన్నారు. యోగా మనసుకు శాంతిని, విశ్రాంతిని ఇవ్వగలుగుతుందన్నారు. ఈ యోగా అనేది అటు మనసుతో పాటు ఇటు శరీరానికి కూడా సంబంధించిందన్నారు. కాబట్టి మనిషి తన శరీరాన్ని సాధనగా చేసుకుని మనసును మార్గంగా చేసుకుని చేసే అద్భుతమైన ఆధ్యాత్మికయాత్రగా ఈ యోగాలో పేర్కొనవచ్చునని అన్నారు. ఈ ఆధ్యాత్మికగమనంలో ఆరోగ్యం, ఆనందం, ఆయువు, ఉపవుత్పత్తులుగా లభిస్తాయన్నారు.

# గోకారం సాహెబ్ ఉర్సు సందర్భంగా. ఎద్దుల బండలాగు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా బి తాండ్రపాడు గ్రామంలో ఈరోజు గోకారం సాహెబ్ ఉర్సు సందర్భంగా గ్రామంలో ఎద్దుల బండలాగు పోటీ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి గారిని ఆహ్వానించారు బి తాండ్రపాడు గ్రామంలో జరిగే ఎద్దుల బండ లాగు పోటీ కార్యక్రమానికి విచ్చేసిన బొగ్గుల దస్తగిరి గారు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ఉత్సవాల్లో ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం వలన గ్రామంలో కొత్త ఉత్సాహం ఏర్పడుతుందని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షుడు మరియు గ్రామ సర్పంచ్ ఆకే పోగు



జయన్న గారు మరియు టిడిపి నాయకులు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# సాంస్కృతిక కార్యక్రమాలు




మనగళం శ్రీశైలం : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈరోజు (25.05.2025) శ్రీమతి డి. లక్ష్మీమహేష్ భాగవతారిణి, కర్నూలు వారిచే శివపార్వతుల కల్యాణం పై హరికథాగానం ఏర్పాటు చేయబడినది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ హరికథాగానం కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమానికి తబల సహకారాన్ని శ్రీ వై. రమణ, కీబోర్డు సహకారాన్ని శ్రీ ఎం. బాలస్వామి అందించనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా నిర్వహించబడుతున్నాయి. నిత్యకళారాధన కార్యక్రమాలు





# గోమాతల అక్రమ రవాణా హత్యలపై ఉన్న నిషేధ చట్టాన్ని అమలు జరపాలి



మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లాలో రాబోయే రోజుల్లో బక్రీద్ సందర్భంగా కర్నూల్ నగరంలోని జరగబోయే గోమాతల అక్రమ రవాణా హత్యలపై ఉన్న నిషేధ చట్టాన్ని అమలు జరపాలని నగరంలో ఉన్న గౌరవ జిల్లా కలెక్టర్ %ూ%.రంజిత్ భాష గారికి, జిల్లా పోలీసు అధికారి ఎస్పీ కార్యాలయానికి, జిల్లా సబ్ డివిజన్ పోలీస్ అధికారి %ఋూ% కార్యాలయానికి, గౌరవ జిల్లా రవాణా శాఖ అధికారికి శాంత కుమారి, గౌరవ జిల్లా పశు వైద్య అధికారి వసంత కుమార్, గౌరవ జిల్లా ఆహార మరియు భద్రత అధికారి రాజగోపాల్, 1 టౌన్ సిఐ, 2 టౌన్ సిఐ, 3 టౌన్ సిఐ, 4 టౌన్ సిఐ, తాలూకా సిఐ, రూరల్ సిఐ, నగరంలో ఉన్న ఉన్నతాధికారులను కలిసి టిసి మద్దిలేటి విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు, ఈపూరి నాగరాజు జిల్లా కార్యదర్శి, బెస్త పరశురాముడు జిల్లా గోరక్ష ప్రముఖ్, గోవిందరాజులు జిల్లా ఉపాధ్యక్షులు, గూడూరు గిరిబాబు జిల్లా సహకారదర్శి, నీలి నరసింహ విభాగ్ విశేష సంపర్క ప్రముఖ, తిమ్మారెడ్డి, సాయినాథ్, కరణం సుధాకర్, రాజేంద్రప్రసాద్, చైతన్య విశ్వ హిందూ పరిషత్ బృందం గోవధ చట్టాలను కఠినంగా అమలు పరచాలని ఉన్నతాధికారులకు మెమోరాండం అందజేశారు గోమాతల అక్రమ రవాణా హత్యలపై ఉన్న నిషేధ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని వారు కోరారు

# కోడుమూరులోని హరి హర క్షేత్ర సందర్శించిన అసిస్టెంట్ డైరెక్టర్ ఆపరేషన్స్ డిజిసిఏ మినిస్ట్రీ ఆఫ్ సివిల్ ఏవియేషన్ రాజేష్



మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో నేడు నిర్మాణంలో ఉన్న హరి హర క్షేత్ర సందర్శించిన అసిస్టెంట్ డైరెక్టర్ ఆపరేషన్స్ డిజిసిఏ మినిస్ట్రీ ఆఫ్ సివిల్ ఏవియేషన్ రాజేష్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ రాజేష్ కుటుంబ సమేతంగా కొడుమురులోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు ఆలయ నిర్మాణము అద్భుతంగా వస్తుందని ఇక్కడ ఉన్నటువంటి శిల్పకళ అద్భుతముగా చాలా చక్కగా నిర్మించబడుతుందని చెప్పి హర్షం వ్యక్తం చేశారు. అలాగే కమిటీ చైర్మన్ శ్రీ ఎద్దుల మహేశ్వర్ రెడ్డి తో మాట్లాడి ఆలయ నిర్మాణం విధివిధానాలు, శిల్ప కళా సంపద ఏ విధంగా చేస్తున్నారని విషయాలు అడిగి తెలుసుకున్నారు, ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ ఆపరేషన్స్ డిజిసిఏ మినిస్ట్రీ ఆఫ్ సివిల్ ఏవియేషన్ రాజేష్ గారికి ఆలయ కమిటీ వారు శాలువాను కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఎద్దుల సూర్య రెడ్డి, ఎద్దుల సత్య రెడ్డి, రాజశేఖర్, మధు, గంగాధర్,కిషోర్,రంగస్వామి, దాము తదిరదులు పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310